ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 65 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 11 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 65 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 11 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఢిల్లీలో భారీ పేలుడు...

# 10 మంది మృతి

## పలు నగరాల్లో హై అలర్ట్ ప్రకటించిన కేంద్ర హెూంశాఖ






- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు
- కారులో సంభవించిన విస్ఫోటనంలో 10 మంది మృతి
- దేశ రాజధాని సహా ముంబై, యూపీలో హై అలర్ట్
- రంగంలోకి దిగిన ఎన్ఐఏ, దర్యాప్తునకు అమిత్ షా ఆదేశం
- ఉగ్రదాడి కోణంపై కొనసాగుతున్న అనుమానాలు
- ఉదయం ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

వివరాలు 2లో..

# జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే...

## నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు

- బయట కాదు, అసెంబ్లీలో మాట్లాడాలని జగన్‌కు అయ్యన్న సవాల్
- వైసీపీది రాక్షస పాలన అంటూ ఘాటు విమర్శ
- రాష్ట్ర ఖజానాను దోచుకున్నారని ఆరోపణ
- జీతాలు తీసుకుంటూ వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రావట్లేదని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమే నని, అసెంబ్లీలో స్పీకర్‌గా ఉన్న తనను 'అధ్యక్షా' అని సంబోధించడం ఇష్టం లేకపోవడం వల్లే సభకు హాజరు కావడం లేదని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బయట

వివరాలు 2లో..



## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు

# బిగుస్తున్న ఉచ్చు

- నకిలీ మద్యం కేసులో ఇప్పటికే జైల్లో ఉన్న జోగి రమేశ్
- ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్న సీఐడీ
- అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో అవకతవకలపై ఆరోపణలు
- పెడన భూముల వ్యవహారంలోనూ అందిన ఫిర్యాదులు
- ఇప్పటికే బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న జోగి రమేశ్

పెన్ పవర్ డెస్క్:నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయపరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు

వివరాలు 2లో..

# అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

# సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్
- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా
ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు.

ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...

# గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

- రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు
- డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

వివరాలు 2లో..



# విశాఖ సదస్సుతో ఏపీకి పెట్టుబడుల వరద...

## రూ.9.8 లక్షల కోట్ల ఒప్పందాలకు రంగం సిద్ధం!

- ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 410 ఒప్పందాలు కుదిరే అవకాశం
- ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా
- ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సిర్మా ఎస్‌జీఎస్
- పెట్టుబడులను అడ్డుకునేందుకే జగన్ ధర్నాలకు పిలుపునిచ్చారని టీడీపీ విమర్శ
- 17 నెలల కూటమి ప్రభుత్వ కృషికి ఈ సదస్సు నిదర్శనమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దశ, దిశను మార్చే చారిత్రక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కానుందని, గత 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషి ఈ నెల 14, 15 తేదీల్లో ఆవిష్కృతం కానుందని ఏపీ బయో డైవర్సిటీ

వివరాలు 2లో..

# ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి



- తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు
- ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి
- చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాలన్న లోకేశ్

వివరాలు 2లో..

## రసాయన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా

# సమర్థించుకుంటారా?

- శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి కేసు
- టీడీపీ నేత పట్టాభి ప్రెస్ మీట్
- కీలక వివరాలు వెల్లడి
- వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- రూ.251 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:ధన దాహం, కమీషన్లకు కక్కుర్తిపడి గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

వివరాలు 2లో..



## కేఏ పాల్ పై సుప్రీంకోర్టు

# ఆగ్రహం



- ఏపీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై పిటిషన్ దాఖలు చేసిన పాల్
- పబ్లిసిటీ కోసమే పిటిషన్ వేశారంటూ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు
- ముందుగా సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం ప్రచారం కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కేఏ పాల్ నేరుగా సుప్రీంకోర్టులో ప్రజా

వివరాలు 2లో..

# పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు... సీఎం చంద్రబాబు సమీక్ష

- పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రధాని, రాష్ట్రపతి
- ఈ నెల 19న నరేంద్ర మోదీ, 22న ద్రౌపది ముర్ము పర్యటన
- ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- భక్తులకు సౌకర్యాలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం
- పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసిన సీఎం
- భక్తుల కోసం 682 రైళ్లు నడుపుతున్నట్లు తెలిపిన అధికారులు




పెన్ పవర్ డెస్క్:పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ ఉత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న ప్రధానమంత్రి, 22న రాష్ట్రపతి పుట్టపర్తి పర్యటన ఖరారైనందున భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సత్యసాయి శత జయంతి వేడుకల నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జోగికి దక్కని ఓదార్పు.. జగన్ ఆలోచన మారిందా?

కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అయి వారం రోజులు దాటుతోంది. ఈ నెల 2న ఆయన అరెస్టు కాగా, ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా వ్యవహరిస్తున్నారు. 13వ తేదీవరకు ఆయన రిమాండ్ ఉంది. కోర్టు ఈ రిమాండును పొడిగిస్తుందా? లేక బెయిలు మంజూరు చేస్తుందా? అన్నది ఆ రోజు జరిగే విచారణలో తేలాల్సివుంది. బెయిలు కోసం మాజీ మంత్రి జోగి తరఫు న్యాయవాదులు న్యాయపోరాటం చేస్తున్నారు. కల్తీ మద్యం కేసులో జోగి పేరు తెరపైకి వచ్చిన నుంచి ఆయన చాలా ఆందోళన చెందారు. తన తప్పు లేదని చెప్పుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దేవుడిపై ఓట్టు పెట్టి, దీపాలు ఆర్పి తాను సచ్చీలుడిగా చెప్పుకున్నారు. కానీ, ఆయనను పోలీసులు విడిచిపెట్టలేదు.తన తప్పులేదని జోగి ఎంత గగ్గోలు పెట్టినా, ప్రభుత్వం విడిచిపెట్టలేదు. ఇక ఈ నెల 4న నెల్లూరు సెంట్రల్ జైలుకు వెళ్లిన మాజీ మంత్రి జోగికి పార్టీ నుంచి అందుతున్న సహకారంపై విస్తృత చర్చ జరుగుతోంది. కల్తీ మద్యం కేసులో జోగిని ఇరికించారని వైసీపీ ఆరోపిస్తోంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి ఎదుట ఆందోళనకు దిగారనే కారణంగానే జోగిపై తప్పుడు కేసు బనాయించారని వైసీపీ విమర్శలు చేస్తోంది. అయితే కేసు ఏదైనా కోర్టు రిమాండ్ విధించడంతో జైలు పాలైన జోగిని తన పార్టీ నేతలు ఎవరూ పరామర్శించకపోవడమే చర్చకు దారితీస్తోంది. ఈ నెల 4న సెంట్రల్ జైలుకు వెళ్లిన జోగికి నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు మాత్రమే కలిశారు. మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ పర్వత చంద్రశేఖరరెడ్డి మాత్రమే జోగి జైలుకు వెళుతుండగా, వచ్చి ఓదార్చారు.

కానీ, ఇంతవరకు వైసీపీకి చెందిన ఏ నేత జైలులో జోగిని కలవకపోవడానికి కారణాలేంటన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జలతోపాటు వైసీపీ కీలక నేతలు అంతా జోగి అరెస్టును ఖండిస్తూ ప్రకటనలిచ్చారు. కానీ, ఏ ఒక్కరూ ఆయనను కలిసేందుకు నెల్లూరు వెళ్లకపోవడంపై హాట్ డిబేట్ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీలో చాలా మంది అరెస్టు అయ్యారు. అయితే ముఖ్యనేతలు అరెస్టు అయితే మాజీ సీఎం జగన్ వ్యక్తిగతంగా జైలుకు వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించేవారు. మాజీ మంత్రి కాకాణి, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని, మాజీ ఎంపీ నందిగాం సురేశ్ వంటివారు జైలులో ఉంటే మాజీ సీఎం జగన్ ఆయా జైళ్లకు వెళ్లి తన పార్టీ నేతలను ఓదార్చి వచ్చేవారు. కానీ, జోగి విషయంలో మాత్రం అధినేత ఆలోచన ఏంటి అన్నది ఇంతవరకు బయటపడలేదు.

అయితే, వైసీపీ వర్గాల సమాచారం ప్రకారం జోగి పరామర్శపై అధినేత జగన్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. ఆయనకు కొద్ది రోజుల్లో బెయిలు వచ్చే పరిస్థితి ఉందని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. బెయిలుపై బయటకు వచ్చాక జోగి ఇంటికి వెళ్లి పరామర్శిస్తారని వైసీపీ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. అయితేతమ నేత వారం రోజులు పైగా జైలులో ఉండటంతో డీలాపడ్డారని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. పార్టీ నేతలు వచ్చి కలిస్తే జోగితోపాటు ఆయన కుటుంబానికి ధైర్యం వస్తుందని అంటున్నారు. కానీ, పార్టీలో ఇంతవరకు జోగి పరామర్శపై చర్చించే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేత అయిన జోగిని ఆ జిల్లాకు చెందిన నేతలు కూడా కలకపోవడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖ సదస్సుతో ఏపీకి పెట్టుబడుల వరద... రూ.9.8 లక్షల కోట్ల ఒప్పందాలకు రంగం సిద్ధం!

- మొదటి పేజి తరువాయి

బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో దేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (%ూజదీ%) తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజం 'సిర్మా ఎస్‌జీఎస్' ముందుకు రావడం శుభపరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**చారిత్రక వేదికగా విశాఖ సదస్సు**

"కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ వారం ఒక ప్రత్యేక వారంగా నిలవనుంది. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్యంతో జరగనున్న సదస్సు, రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. ఇది గత జగన్ రెడ్డి ప్రభుత్వంలా అంకెల గారడీతో చేసే సమ్మిట్ కాదు. ప్రతి కంపెనీతో ముందుగానే నేరుగా చర్చించి, పూర్తి అవగాహనతో ఈ సదస్సును నిర్వహిస్తున్నాం. గత మూడు నెలలుగా మంత్రులు వివిధ దేశాల్లో పర్యటించి, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్ పర్యటనలు, రోడ్‌షోలు పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని కలిగించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించి వారిని ఏపీకి ఆహ్వానించారు. ఆ ప్రయత్నాల ఫలితాలను ఇప్పుడు విశాఖ సదస్సులో చూడబోతున్నాం" అని విజయ్ కుమార్ వివరించారు. ఈ సదస్సు ద్వారా సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు కుదరనున్నాయని, తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సుమారు 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరుకానుండటం, ఆంధ్రప్రదేశ్‌పై ప్రపంచ పెట్టుబడిదారులకు తిరిగి విశ్వాసం ఏర్పడిందనడానికి సంకేతమని అన్నారు.

"గతంలో జగన్ కూడా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ పేరుతో డ్రామాలు ఆడారు. రూ.13 లక్షల కోట్ల ఒప్పందాలు అన్నాడు, అందులో రూ.9 లక్షల కోట్లు బినామీ ఒప్పందాలే. మిగిలినవి ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోట్లు వేసి, బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారు," అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**విధ్వంసం నుంచి అభివృద్ధి వైపునకు ప్రయాణం**

"యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖను ఐటీ, ఏఐ హబ్‌గా మారుస్తున్నాం. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పాలసీతో కొత్త వెలుగులు నింపుతున్నాం. చంద్రబాబు దార్శనికత వల్లే కొన్ని ఉత్తరాంధ్ర జిల్లాల కన్నా రాయలసీమ జిల్లాల జీడీపీ పెరిగింది. విశాఖ, అనంతపురం, కర్నూలు, గన్నవరం వంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. ఇది కేవలం చంద్రబాబు, లోకేశ్ కృషి వల్లే సాధ్యమైంది" అని విజయ్ కుమార్ కొనియాడారు. రాష్ట్రానికి వస్తున్న భారీ ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "విశాఖలో టీసీఎస్ భవన నిర్మాణం పూర్తికావొచ్చింది. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ నిర్మించనుండగా, 1.80 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ కంపెనీలు రూ.1.35 లక్షల కోట్లతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాయి. అమరావతిలో ఐబీఎం, టీసీఎస్ క్వాంటం వ్యాలీని నెలకొల్పనున్నాయి. అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, పెట్టుబడుల వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం" అని తెలిపారు.

**పెట్టుబడులను అడ్డుకుంటున్న జగన్**

ఈ అభివృద్ధి యజ్ఞాన్ని, సీఐఐ సదస్సును పక్కదారి పట్టించేందుకే జగన్ ఈ నెల 12న పీపీపీ విధానంపై ధర్నాకు పిలుపునిచ్చారని విజయ్ కుమార్ ఆరోపించారు. "విశ్వామిత్రుని యాగానికి మారీచులు ఆటంకం కలిగించినట్లు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. కానీ, రామలక్ష్మణుల్లా చంద్రబాబు, లోకేశ్ ఈ పెట్టుబడుల యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. పెట్టుబడులను ఆపడం జగన్ తరం కాదు. రాష్ట్రం ఇప్పుడే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది" అని ఆయన అన్నారు.

**'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం**

సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ రూ.1,595 కోట్లతో రాష్ట్రంలో పీసీబీ తయారీ యూనిట్ పెట్టడంపై ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టుతో 2,170 మంది స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమలకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులను వేగంగా అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. 'మాకు వేగం కావాలి, అందుకే ఏపీని ఎంచుకున్నాం' అని సిర్మా ఎండీ జేఎస్ గుజ్రాల్ చెప్పడమే మంత్రి లోకేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదానికి నిదర్శనం" అని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

ఈ పెట్టుబడితో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకోసిస్టమ్ బలపడుతుందని, దిగుమతులు తగ్గుతాయని అన్నారు. చివరగా, ఇది రాష్ట్ర సమిష్టి ప్రగతికి సంబంధించిన విషయమని, వైసీపీ నేతలు కూడా ఈ సదస్సుకు సహకరించి, పెట్టుబడులపై విషం చిమ్మడం మానుకోవాలని హితవు పలికారు.

# ఢిల్లీలో భారీ పేలుడు... 10 మంది మృతి

దేశ రాజధాని ఢిల్లీ సోమవారం సాయంత్రం భారీ పేలుడుతో ఉలిక్కిపడింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో పార్క్ చేసి ఉన్న కార్లలో శక్తిమంతమైన పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 10కి పెరిగింది. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది.

పేలుడు సమాచారం అందిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. హోంమంత్రి అమిత్ షా వెంటనే ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గొల్చా, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) చీఫ్ తపన్ డేకాలతో ఫోన్‌లో మాట్లాడారు. అలాగే, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్‌కు ఫోన్ చేసి, వెంటనే ఎన్ఐఏ బృందాన్ని ఘటనా స్థలానికి పంపాలని ఆదేశించారు.

గాయపడిన వారిని చికిత్స కోసం సమీపంలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించారు. ఎర్రకోట పరిసర ప్రాంతాలు అత్యంత రద్దీగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ఘటనా స్థలానికి పలు అగ్నిమాపక శకటాలు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. మరోవైపు, నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఇది ఉగ్రవాదుల పనేనని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.

అయితే, ఇదే రోజు

ఉదయం ఢిల్లీ సమీపంలోని హరియాణాలోని ఫరీదాబాద్‌లో జైషే మహ్మద్ (%జీవవీ%), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఓ భారీ ఉగ్రవాద ముఠాను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించడం గమనార్హం. ఈ దాడిలో ఏడుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయడంతో పాటు, 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఏకే-47 రైఫిళ్లు, పిస్టళ్లు, టైమర్లు స్వాధీనం చేసుకున్నారు.బీహార్ అసెంబ్లీ రెండో దశ ఎన్నికలకు ఒక రోజు ముందు దేశ రాజధానిలో ఈ విధ్వంసం జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.

# ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు.

సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన

నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

# జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే...

## నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడటం కాదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని జగన్‌కు సవాల్ విసిరారు.

సోమవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన యాగంలో పాల్గొన్న అనంతరం అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. "సాధారణ ఎమ్మెల్యేకు సభలో ఎంత సమయం ఇస్తామో, జగన్‌కు కూడా అంతే ఇస్తాం. ఆయన వచ్చి మాట్లాడాలి. కానీ స్పీకర్ స్థానంలో ఉన్న నా ముందు నిలబడి మాట్లాడే ఇష్టం లేకే ఆయన సభకు రావట్లేదు" అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్‌తో పాటు మిగిలిన 10 మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జీతాలు తీసుకుంటున్నప్పటికీ సభకు హాజరుకాకపోవడం దారుణమని విమర్శించారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనపై అయ్యన్నపాత్రుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పూర్వకాలంలో

రాక్షసుల నుంచి రాజ్యాన్ని కాపాడుకోవడానికి యాగాలు చేసేవారని, అలాంటి రాక్షస పాలనను గత ఐదేళ్లలో ఏపీ ప్రజలు చూశారని అన్నారు. జగన్‌కు అధికారం తెలుసు కానీ, పరిపాలన చేతకాలేదని విమర్శించారు. ఆయన మూర?పు పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఖజానాను కొల్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ప్రజలు ఆ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అయ్యన్నపాత్రుడు తెలిపారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే వైసీపీ నేతలు పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కేఏ పాల్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం, కేఏ పాల్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది."ఇలాంటి విషయాలపై ముందుగా సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలి. అది చేయకుండా నేరుగా సుప్రీంకోర్టుకు రావడం ఏమిటి? కేవలం పబ్లిసిటీ కోసమే మీరు ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారు" అంటూ ధర్మాసనం పాల్‌పై మండిపడింది. ఈ తరహా పిటిషన్లతో న్యాయవ్యవస్థ

విలువైన సమయం వృథా అవుతోందని అభిప్రాయపడింది.చట్టపరమైన మార్గాలను అనుసరించకుండా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు వెళ్లాలని కేఏ పాల్‌కు సూచించింది.

# రసాయన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా?

- మొదటి పేజి తరువాయి

సంచలన ఆరోపణలు చేశారు. ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని స్వామివారి నైవేద్యంలో ఉపయోగించి మహా పాపానికి ఒడిగట్టారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ నెయ్యి కుంభకోణంపై కీలక వివరాలను వెల్లడించారు.వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన జగన్ కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా, ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని పట్టాభి విమర్శించారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ ఆధ్వర్యంలో సిట్ విచారణ (క్రైమ్.నెం 470/2024) కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ కేసులో ఏ-16గా ఉన్న సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయని తెలిపారు.

**రూ.251 కోట్ల భారీ కుంభకోణం**

"భోలే బాబా డెయిరీ సంస్థకు అజయ్ కుమార్ అత్యంత సన్నిహితుడు. 2022-24 మధ్య కాలంలో ఈ సుగంధ కెమికల్స్ సంస్థ.. భోలే బాబా డెయిరీకి రూ.8 కోట్లకు పైగా విలువైన ప్రమాదకర రసాయనాలను సరఫరా చేసింది. ఆ రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేసి, టీటీడీకి 68.17 లక్షల కిలోలు సరఫరా చేశారు. తద్వారా ఏకంగా రూ.251 కోట్లు దోచుకున్నారు" అని పట్టాభి వివరించారు. "హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేర్లతో, పామాయిల్‌తో తప్పుడు బిల్లులు సృష్టించి మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్ల వంటి రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. ఇంత దారుణానికి ఒడిగట్టి, తాము పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా ఎలా చెప్పుకుంటున్నారు?" అని ఆయన నిలదీశారు.

**వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు**

ఈ కుంభకోణంలో అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్రపై పట్టాభి తీవ్ర ఆరోపణలు చేశారు. "2022లో వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడే నెయ్యిలో పామాయిల్ కలిసిందని నివేదికలు వచ్చాయి. అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ఏడాది మే నెలలో భోలే బాబా డెయిరీ యజమాని హైదరాబాద్‌లో సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా? చిన్న అప్పన్నను అడ్డం పెట్టుకుని రాయబేరాలు జరిపింది నిజం కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. సుబ్బారెడ్డికి కమీషన్లు ముట్టడం వల్లే కల్తీ నెయ్యి అని తెలిసినా కాంట్రాక్టులు కొనసాగించారని ఆయన ఆరోపించారు. "ఈ కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, సిట్ అధికారులు బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని అడిగినప్పుడు ఆయన కోర్టుకు ఎందుకు వెళ్లారు?" అని పట్టాభి ప్రశ్నించారు.

**టెండర్లలోనూ అక్రమాలు**

ఎన్నికలకు ముందు టెండర్ల ప్రక్రియలోనూ భారీగా అక్రమాలు జరిగాయని పట్టాభి ఆరోపించారు. "భోలే బాబా డెయిరీ డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్,

పొమిల్ జైన్‌లే 'ఏఆర్ డెయిరీ' పేరుతో మరో సంస్థను నడుపుతున్నారు. , 2024 మార్చి 12న టెండర్లు పిలిచి, మే 8న ఏఆర్ డెయిరీకి అనుగుణంగా నిబంధనలు మార్చారు. మే 15న కేవలం రూ.319కే 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్‌ను కట్టబెట్టారు. ఒక్క లీటరు కూడా కొనుగోలు చేయకుండానే ప్రమాదకర రసాయనాలతో చేసిన నెయ్యికి టెండర్ ఖరారు చేసింది వైసీపీ పెద్దలే" అని దుయ్యబట్టారు.కల్తీ నెయ్యిని తయారు చేసింది భోలే బాబా డైరెక్టర్లు అయితే, ఈ వ్యవహారం మొత్తం తెలిసి కూడా కమీషన్ల కోసం తెర వెనుక నడిపించింది వైసీపీ పెద్దలేనని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని పట్టాభి పిలుపునిచ్చారు. ఈ కల్తీ వార్త తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు తీవ్రంగా బాధపడ్డారని, వారి మనోభావాలను దెబ్బతీసిన ఈ మహా పాపాన్ని ఎవరూ క్షమించరని ఆయన అన్నారు.

## పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు... సీఎం చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రధాని, రాష్ట్రపతి సహా ఇతర ప్రముఖుల పర్యటనలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు మంత్రుల కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. పుట్టపర్తి పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

**భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు**

సత్యసాయి మహాసమాధి దర్శనం కోసం దేశ, విదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల ప్రథమ కర్తవ్యమని సీఎం అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తుల కోసం అవసరమైనన్ని ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. ముందుజాగ్రత్త చర్యగా వైద్య సేవలను సిద్ధం చేయాలని, పుట్టపర్తి వ్యాప్తంగా 10 వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**రవాణా, ఇతర ఏర్పాట్లపై అధికారుల నివేదిక**

సీఎం ఆదేశాల మేరకు ఇప్పటికే చేపట్టిన చర్యలను అధికారులు సమావేశంలో వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 250 మంది సిబ్బందిని నియమించామని, భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఈ నెల 13 నుంచి డిసెంబర్ 1 వరకు 65 ప్రత్యేక రైళ్లతో సహా మొత్తం 682 రైళ్లను పుట్టపర్తికి నడుపుతున్నట్లు వివరించారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్‌కు భక్తుల సౌకర్యార్థం రోజుకు 20 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

- మొదటి పేజి తరువాయి

నమోదు చేసేందుకు సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి.

అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.

### ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...

## గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## చిల్లంగి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం







**కిర్లంపూడి,పెన్ పవర్, నవంబర్ 10:** కిర్లంపూడి మండలం చిల్లంగి శ్రీనివాసనగరంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో పవిత్ర కార్తీక మాసంలో మూడో సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి వేకువ జామున నుండి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారికి అన్నాభిషేకం చేసి సుమారు 5 వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయగా జగపతినగరం,కిర్లంపూడి,చిల్లంగి, వేలంక,గెద్దనాపల్లి గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు.

## పిఎం కర్మయోగి యోజన -
# సమర్థ పాలనకు పునాది

**ప్రతి ఉద్యోగి కనీసం 33 కోర్సులలో శిక్షణ పూర్తి చేయాలి**
**పిజి ఆర్ ఎస్ 185 అర్జీలు స్వీకరణ**
**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి "పిఎం కర్మయోగి యోజన కీలకమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నియమం ఆధారిత పాలన నుండి పాత్ర ఆధారిత పాలన వైపు దారితీస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రజా సేవా స్ఫూర్తిని పెంపొందించి, సమర్థవంతమైన, పౌర–కేంద్రీ కృత పాలనను తీసుకురావడమే లక్ష్యమని ఆమె తెలిపారు. ఉద్యోగుల సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధి, నిరంతర అభ్యాసం కోసం కేంద్ర ప్రభుత్వం కర్మయోగి అనే డిజిటల్ వేదికను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ప్రతి ఉద్యోగి కనీసం 33 కోర్సులలో శిక్షణ పూర్తి చేయడం అత్యవసరమని, భవిష్యత్‌లో జీతాలు, సర్వీస్ వంటి అంశాలలో కూడా ఈ శిక్షణలను పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పిజీఆర్ఎస్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డి.ఆర్వో టీ. సీతారామమూర్తి, సిపివో ఎల్. అప్పలకొండ, డి.ఎల్.డి.వో పి. వీణాదేవి, ఇతర శాఖాధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.

పి జి ఆర్ ఎస్ లో 185 అర్జీలు స్వీకరణ

ప్రజా సమస్యల పరిష్కార దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో 185 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలు తమ అర్జీలను కలెక్టరేట్ వద్దకు లేదా డివిజన్, మండల స్థాయిలో ఉన్న అధికారులకు అందజేస్తున్నారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో స్పందన లోపించడం వలన పై అధికారులకు ప్రజలు అర్జీలు అందజేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత తో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. క్షేత్ర స్థాయిలో మండల స్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలని, గ్రామ స్థాయి సిబ్బంది పనితీరుని వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

శాఖల వారీగా ఫిర్యాదులు
రెవెన్యూ 70 , పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి 49 , హెూం 29 , మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్‌మెంట్ 6 , బీసీ వెల్ఫేర్ 3, వ్యవసాయం %ఁ% సహకారం 3 , విద్యుత్ 3, పశుసంవర్ధక, పాలు ,మత్స్య శాఖ 2 , ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం 2 , ఇండస్ట్రీస్ %ఁ% కామర్స్ 1 , సోషల్ వెల్ఫేర్ 1 , వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాలు 1 వచ్చాయని తెలిపారు.

# లైసెన్సు మద్యం "షాపులే " బెల్ట్ షాపులు






- తెల్లవారుజాము నుంచే నగరంలో జోరుగా మద్యం విక్రయాల దందా
- బాటిల్ కు రూ 10 ఐ20 వరకు అక్రమ వసూళ్ళు, మద్యం బాబులజేబులు గుల్ల
- ప్రజా ప్రతినిధులు అండ, ఎక్సైజ్, పోలీస్ అధికారులు ఉదాశీనం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10**
మద్యం బాబుల బలహీనత , ఉన్న ఫలంగా లక్షల రూపాయలు దండుకోవాలని మద్యం విక్రయదారుల దురాశ వెరసి నగరంలో లైసెన్సడ్ మద్యం షాపులు "బెల్ట్ షాపుల" అవతారం ఎత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షల రూపాయలతో లైసెన్సు ఫీజులతో ప్రైవేటు వారికి మద్యం షాపులు కేటాయించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అధికారికంగా మద్యం విక్రయి స్తున్నాయి. ప్రభుత్వ మద్యం షాపుల స్థానంలో ప్రైవేటు వ్యక్తులకు లైసెన్స్ ఫీజుల పేరిట ఒక్కొక్క షాపు రూ. 80 లక్షల నుంచి దాదాపు కోటి రూపాయలు దగ్గరగా నిర్వాహకులకు ఖర్చయిందని తెలుస్తుంది. మద్యం వ్యాపారులకు కమిషన్ 20 శాతం ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేటు వ్యక్తులు ఇబ్బడి ముబ్బడిగా షాపులు ఏర్పాటుకు పోటెత్తారు. పోటీపడి లాటరీలో లక్షలాది రూపాయలు లైసెన్స లకు చెల్లించి షాపులు దక్కించుకుని స్థాపించిన తర్వాత ప్రభుత్వం 14 శాతం మాత్రమే కమిషన్ ఇస్తుంది. దాంతో ప్రభుత్వం మాట విని ,వడ్డీలకు అప్పులు చేసి షాపులు నిర్వహించడం వల్ల గత 15 నెలలుగా ఆర్థికంగా నష్టపోయామని , పెట్టిన పెట్టుబడులు రావడం లేదని, కనీసం వడ్డీలు కూడా చెల్లించలేక పోతున్నామని వ్యాపా రులు వాపోతున్నారు. వ్యాపారులకు ప్రభుత్వ హామీ ఇచ్చినట్టుగా 20 శాతం కమిషన్ చెల్లించాలని మంత్రులు, ఎక్సైజ్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించిన దాఖలాలు లేవని వ్యాపారులు వాదన వినిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో నగరంలోని మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి మౌలిక వసతులు లేని అర కొర పర్మిట్ రూముల్లో నే క్వార్టర్ బాటిల్ పై మద్యం బాబుల నుంచే రూ. 10 నుంచి రూ. 20 రూపాయల వరకు అనధికారికంగా వసూళ్ళు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా వసూళ్లు చేసే మొత్తం నుంచి స్థానిక ప్రజాప్రతినిధులకు, మీడియా, ఎక్సైజ్ , పోలీస్ అధికారులకు ముదుపులు చెల్లించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆ మేరకు లైసెన్సుడు మద్యం షాపులు "బెల్ట్ షాపుల" ఎత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి షాపులు తెరవాల్సిన ఉదయం 10 గంటల వరకు పది రూపాయల నుంచి 20 రూపాయల వరకు ప్రతి బాటిల్ పైన మద్యం బాబులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమ వసూళ్ళను మద్యం బాబులు కొన్నిసార్లు అక్కడక్కడ వ్యతిరేకించడంతో బెల్ట్ షాపు దారులతో ఘర్షణలకు చెలరేగు తున్నాయిని విమర్శలు వస్తున్నాయి. వ్యాపారులు వారి షాపులనే బెల్ట్ షాపులు గా మార్చి అక్రమ దందాకు తెరలేపారని, అధిక లాభాల కోసం లైసెన్స్ షాపుల పరిధిలో ఉన్న నివాస , శివారు ప్రాంతాల్లోనూ కిల్లి షాపులు వద్ద బెల్ట్ దుకాణాలు వెలుస్తు జోరుగా మద్యాన్ని విక్రయిస్తున్నాయి. మందు బాబులు, స్థానికులు ఎక్సైజ్, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకో వడంలేదని ఆవేదన వ్యక్తం అవుతుంది. బెల్టుషాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు.

**అధికార పార్టీ వారివి కావడం తోనే అధికారులు వెనకంజ?**

షాపులన్నీ మెజార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులకు చెందినవి కావడంతో వాటి వైపు చూసేందుకు ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు వెనకంజ వేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధి అనుచరులమంటూ అడ్డగోలుగా అమ్మకాలు సాగిస్తూ, దందాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులకే నెల, నెల లక్షల మేర కమిషన్లు అందుతున్నాయని పోన్ సంభాషణలు బయట పడిన సంగతి తెలిసిందే. నగరం లో 39 లైసెన్స్ షాపులు, బార్లు ఉండగా, ఒకొక్క షాప్ నుంచి నెలకు రూ. 1.40 లక్షలు చొప్పున ఇవ్వాలని నగర ప్రజాప్రతినిధి కి, మీడియా , ఎక్సైజ్ , పోలీసు అధికారులకు ముదుపులు ఇవ్వాలని నెలకు రూ. 4 లక్షలు వరకు వసూళ్ళు చేస్తున్నామని సిండికేట్ తో తెలుగుదేశం పార్టీ నాయకులు బాహాటంగానే చెప్పడం నగర ప్రజలకు విస్మయాన్ని కలిగించింది. పెట్టుబడుల నష్టాన్ని పూడ్చుకొనుటకు లైసెన్స్ షాపుల యజమానులే బెల్ట్ షాపులను నడుపు తున్నారని దేశం అనుచరులు అంటున్నారు. పర్మిట్ రూముల్లో నే క్వార్టర్ బాటిల్ పై రూ. 10, 20 రూపాయలను వసూళ్ళు చేస్తున్నారని టిడిపి వారే చెబుతున్నారు. షెల్టన్, దానావాయి పేట, ములగొయ్యి, క్వారీ మార్కెట్, ఏసీ గార్డెన్స్, ఏవీ ఏ రోడ్, పేపర్ మిల్ వద్ద, బొమ్మూరు, మోరంపూడి , కొంతమూరు, ధవళేశ్వరం, రాజేంద్ర నగర్ షాపుల్లోను, గంటా గని రాజు కళ్యాణ మండపం, లెజెండ్, సవేరా, సామ్రాట్ బార్ల వద్ద బహిరంగ గానే బెల్ట్ షాపులు నడుపుతు అధిక రేట్లకు యేదేచ్ఛగా అమ్ముకుంటు మందు బాబులను దోచుకుంటున్నారు. ఇకనైనా ఎక్సైజ్ , పోలీసు అధికారులు సమిష్టి గా రంగం లోకి దిగి నగరం లో ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా బెల్ట్ షాపుల అవతారం ఎత్తి మందు బాబులను ఆర్థికంగా దోచుకుంటున్న లైసెన్స్ షాపులు,బెల్ట్ షాపుల పై రాజకీయ వత్తిళ్లకు అతీతంగా నిఘా పెట్టి, ముమ్మరంగా దాడులు చేసి కేసులు నమోదు చేయాలని, జరిమానాలు విధించాలని, లైసెన్సులు రద్దు చేయాలని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## 12న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా
### పోస్టర్ ను విడుదలచేసిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 10:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన ప్రజా ఉద్యమం పోస్టర్ను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపా లకృష్ణ,తూర్పు గోదావరి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి పోస్టర్ ను విడుదలచేసారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి,తలారి వెంకట్రావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు,డీసీసీబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జిల్లా నాయకులు ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన ప్రజా ఉద్యమంలో భాగంగా సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షులు వేణు చెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షులు వేణు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు నక్కా నగేష్, ముక్కేశ్వరావు,బొప్పన సుబ్బారావు,పడాల వీరరాఘవ రెడ్డి, పెయ్యల రాజేష్,తాతికొండ విష్ణు, కట్టా జమిందార్,పితాని హరికృష్ణ, దేవులపల్లి సరిత రాణి,సప్పేళ్ల కృష్ణారెడ్డి, సాలి వేణు,షేక్ సమీరా,రొక్కం త్రినాథ్, శ్యాంసుందర్,విప్పర్తి ఫణి కుమార్,చాప రాజా,పరిమళ నాని,డాక్టర్ చోల్లంగి సత్యగిరి,బొడ్డేటి శివాజీ,చిచ్చార చంటి,మడ్డిల రవణ,పల్లెటి చిన్నాబండి వెంకట్రావు,షేక్ ఇబ్రహీం,కంథం సుబ్బారెడ్డి,తోడేటి రాహుల్,పట్టా ఉత్తేజ్,కొల్లి నాని బాబు,ఎస్ కే బాబు,కవిడి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 10:** రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం మంగళగిరి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పోలవరం నియోజకవర్గం లోని పలు అభివృద్ధి అంశాలను మంత్రి లోకేష్ కి వివరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పునర్నిర్మాణం జరగని పాఠశాల భవనాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కొయ్యలగూడెం మండలం కేంద్రంలో డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్ ,వ్యాపార సముదాయ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ సహకరించాలని వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 12న ర్యాలీ

* 8 వార్డు లో రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,పెన్ పవర్,నవంబరు 10:** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించదానికి ఈనెల 12వ తేదీన పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటి మోసాలపై 8 వ వార్డు లో రచ్చబండ కార్యక్రమం స్థానిక దానవాయిపేట మెయిన్ పార్క్ వెనుక,

సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ, చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకో డానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. 8 వార్డుకు నాయకులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజల సంక్షేమ పథకాలు అమలులో విఫలం, మద్యం సిండికేట్ , బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు ఇలా అరాచక పాలన కు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో జగనన్న పార్టీ అభ్యర్థులకు గెలిపిస్తే సమస్యల తరుపున వారు నిలబడతారని, వారికి వెన్నుదన్నుగా తాను ఉంటానని భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ర్యాలి శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 10:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక శ్రీ ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానం భక్తజనసందోహంతో నిండిపోయింది. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజామున నుంచే భక్తులు స్వామివారి దర్శనార్థం తరలివచ్చారు. తెల్లవారుజామున నుంచే ఆలయ ద్వారాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలైన్లలో నిలబడి స్వామివారి దర్శనం కోసం వేచి చూశారు.భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలు “హర హర మహాదేవ” నినాదాలతో మారుమ్రోగాయి. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తైలాభిషేకాలు, కుంకుమార్చనలు, రుద్రాభిషేకం, లింగార్చన, హోమం, దీపారాధన వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు జరిపారు.సాయంత్రం సమయంలో మహా దీపారాధన ఘనంగా జరిగింది. వందలాది దీపాలతో వెలుగుల కాంతుల మయం అయిన ఆలయం అద్భుతంగా అలరించింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం, సదుపాయం కల్పించారు. స్వామివారి దర్శనార్థం ర్యాలి గ్రామం అంతటా భక్తుల రాకపోకలతో ఉత్సవ వాతావరణం నెలకొంది. కార్తీకమాసం ప్రతి సోమవారం ఈ ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు విశేషంగా ఉంటాయని ఆలయ అర్చకులు తెలిపారు.

## నన్నయ వీసీని కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10:**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విసి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యుడు పి.వెంకటప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. సోమ వారం విశ్వవిద్యాలయంలో వీసీని కలిసిన వెంకటప్ప గిరిజన భాషాభివృద్ధికి విసి ప్రసన్న శ్రీ చేసిన కృషిని ప్రశంసించి సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వీసీ తెలియజేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఎస్టీ కమిషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెంకటప్ప పేర్కొన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో గిరిజనాభివృద్ధి భాష, సంస్కృతికి సంబంధించిన పలు కార్యక్రమాలు చేపట్టవచ్చునని చర్చించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. విజయనిర్మల, టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్ , టీఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప,

టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడవత్ విష్ణు నాయక్ , టీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్ర నాయక్

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్య క్షులు వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన బెడద నుంచి నగర ప్రజలను రక్షించాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,10**

సోమవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో అడిషనల్ కమిషనర్ కి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి వినతిఅందచేశారు. నగరం లో కుక్కలు, పందులు, కోతులు బెడద లేకుండా చేయాలని, భిక్షకుల బెడద లేకుండా చేయాలని వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ, కుక్కలు, పందులు, కోతులు, భిక్షాటన చేయు వారి బెడద ఎక్కువగా ఉందని వాటిని నిర్మూలించ డంలో మున్సిపల్ యంత్రాంగం విఫలమయ్యాదని అన్నారు . రాష్ట్రంలో భిక్షాటన చేయటాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారు జీవో విడుదల చేసిందన్నారు. సుప్రీంకోర్టు కుక్కలను కట్టడి చేసి జన నివాస ప్రాంతాల్లో కుక్కలు, పందులు, ఆవులు తిరగకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. వాటిని అమలు చేయకుండా మున్సిపల్ అధికారులు జాప్యం చేస్తున్నారని, 2027లో నగరం లో గోదావరి నదికి పుష్కరాలు జరగబోతున్నాయని, ఇప్పటినుండి కుక్కల, పందుల, కోతుల భిక్షాటన బెడద నివారించకపోతే వచ్చే భక్తులు కూడా భయ పడతారని, మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు ఇప్పటినుండే తీసుకోవాలని అన్నారు. భిక్షాటన చేయు వారిలో 50 శాతం గంజాయి తాగడం, అమ్మడం వంటి అసాంఘిక కార్యక్రమాలు చేసేవారు ఉన్నారని వారిని పోలీసులు గుర్తించి వారిపై చర్యలు వెంటనే తీసుకొని నగర ప్రజలను రక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ సెక్రటరీ బెజవాడ రంగా, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, నగర ఎస్సీ సెల్ చైర్మన్ బత్తిన చంద్రరావు, జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్స్ చైర్మన్ కిషోర్ జైన్, సురేష్, సతీష్, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ - పోలీస్ శాఖలను ప్రక్షాళన చేయాలి

* ప్రజోపయోగం లేని ప్రభుత్వ శాఖలను రద్దు చేయాలి
* పోలీస్ పిర్యాదులను బాధితుని మొబైల్ నుండి చేసుకునే సౌలభ్యం కల్పించాలి
* రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10:**నేటి సమాజానికి అనుగుణంగా రెవిన్యూ , పోలీస్ శాఖల పనితీరుపై ప్రభుత్వం సమగ్ర అధ్యాయనం జరిపించాలని, పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ఈ రెండు శాఖలు ప్రభుత్వ నిబంధనలు , ఆదేశాలను అమలు చేయకుండా, ప్రైవేట్ మాఫియా శక్తుల గుప్పిట్లో పడి అవినీతికి నిలయాలుగా మారాయని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. అర్పిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన సభకు అర్పిసి సీనియర్ నాయకుడు పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మేడా మాట్లాడుతూ,

సామాన్య ప్రజలు, బాధితులు పోలీస్ , రెవిన్యూ కార్యాలయాలకు వెళ్లి హక్కులు పొందే విశ్వాసం ప్రజలకు లేకపోతుందని వాపోయారు. సమాజంలో ఆర్థిక , సామాజిక నేరాలు విస్తరించటానికి ఈ రెండు శాఖల్లో నెలకొన్న బారీ అవినీతే ప్రధాన కారణమని వ్యాఖ్యనించారు. రెవిన్యూ శాఖ విధుల వల్ల భూ కబ్జాగాళ్లు, పోలీస్ శాఖ విధుల వల్ల నేరగాళ్లు స్వేచ్ఛగా ఉనికి చాటుకుంటానికి మాత్రమే ఉపయోగపడున్నాయని విమర్శించారు. ఈ రెండు శాఖలు అవినీతి కూపాలుగా మారటానికి నేటి పాలకుల అక్రమ చర్యలే కారణమన్నారు. ఈ రెండు శాఖల్లో మెరుగైన సంస్కరణలు అమలు చేసే విధంగా ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టక పోతే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం వుందన్నారు. ప్రజల ఆస్తులకు , మానవ హక్కులకు భద్రత లేని రాజకీయ పాలన ఆటవిక పాలనను తలపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరుగా బాధితుల మొబైల్ నుండే ఆన్లైన్ పిర్యాదు చేసుకునే సౌలభ్యం ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్ళే బాధితుల కన్నా , నిందితులే స్వేచ్ఛగా వుంటున్నారని, బాధితులకి నిరాశ, నిస్పృహ మాత్రమే మిగుతుతుందన్నారు. అధికార దుర్వినియోగం, అవినీతి చర్యలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులకు యావజ్జివ కారాగార శిక్షలు విధించే విధంగా ప్రస్తుత చట్టాలను సవరించాలని శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వంలో కొన్ని శాఖలు ప్రజోపయోగం లేకుండా, భాద్యతా రాహిత్యంగా, నిద్రావస్థలో జోగుతున్నాయిని, కేవలం జీతాలు తీసుకోవటానికి , అవినీతి సొమ్ములు దోచుకోవటానికి , ప్రభుత్వ నిధులను స్వాహా చేయటానికి మాత్రమే ఆ శాఖలు పని చేస్తున్నాయని, వాటి మూలంగా ప్రజా ధనం తీవ్రంగా నష్ట పోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రస్తుతం చాల వరకు ప్రవేటికరించిన రవాణా శాఖ , రోడ్స్, బిల్డింగ్స్ శాఖ, ట్రాఫిక్ పోలీస్ శాఖలు వాహనాల రికార్డులను పర్యవేక్షిస్తు న్నాయని , ఈ మూడింటిని కలిపి హోమ్ శాఖ లోకి విలీనం చేయాలన్నారు. మంచి రోడ్లు నిర్మించి పన్నులు వేస్తే ప్రమాద నివారణలతో పాటు, ప్రభుత్వానికి మంచి ఆదాయం, ప్రజలకు మంచి పాలనకు మార్గం అవుతుందన్నారు. అవినీతిని నియంత్రించే దమ్ము లేని ఏసిబి శాఖ , తూనికలు కొలతల శాఖ, ఇరిగేషన్ శాఖ, ఫుడ్ సేఫ్టీ శాఖ, డ్రగ్ కంట్రోల్ , ఆరోగ్య శాఖ , అగ్రికల్చరి శాఖ , నిఘా శాఖ , పట్టణాభివృద్ధి శాఖ, దేవా దాయ ధర్మాదాయశాఖ, కాలుష్య నియంత్రణశాఖ , చైల్డ్ ఏడ్యూకేషన్ శాఖ, మానవ హక్కుల రక్షణ విభాగ శాఖల పనితీరు ప్రభుత్వ నిధులను కొల్లగొట్టటం తప్ప ప్రజలకు ఉపయోగం లేదన్నది వాస్తవనన్నారు. ఈ తుప్పు పట్టిన శాఖలను తక్షణమే రద్దు చేసి ఆ స్థానంలో మెరుగైన సంస్కరణలతో ప్రజలకు మేలుచేసే కొత్త శాఖలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అర్పిసి నాయకులు డి వి రమణ మూర్తి , సిమ్మా దుర్గారావు , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , దోషి నిషాంత్ , దుద్దే త్రినాద్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , వల్లి శ్రీనివాసరావు , యర్రా బాల మురళి కృష్ణ , చల్లా సాంబశివరావు , కందివలస రమణ , కందివలస హైమావతి , చల్లా అఖిల్ అడపా శేషగిరి , మాసా అప్పాయమ్మ ,మాసా కమల, నాగూరు దుర్గ , తదితరులు పాల్గొనియున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 12న ర్యాలీ

8 వార్డు లో రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,పెన్ పవర్,నవంబరు 10:** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించదానికి ఈనెల 12వ తేదీన పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటి మోసాలపై 8 వ వార్డు లో రచ్చబండ కార్యక్రమం స్థానిక దానవాయిపేట మెయిన్ పార్క్ వెనుక,

సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ, చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకో డానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. 8 వార్డుకు నాయకులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజల సంక్షేమ పథకాలు అమలులో విఫలం, మద్యం సిండికేట్ , బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు ఇలా అరాచక పాలన కు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో జగనన్న పార్టీ అభ్యర్థులకు గెలిపిస్తే సమస్యల తరుపున వారు నిలబడతారని, వారికి వెన్నుదన్నుగా తాను ఉంటానని భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆటోలు వరుస క్రమంలో పెట్టి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్న ఆటో యూనియన్ జేఏసీ..

* ఆటో యూనియన్ జెఎసి ప్రెసిడెంట్ శంకరన్న...





**ఎటపాక, పెన్ పవర్,నవంబర్ 10 :** అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నటువంటి సెంటెన్స్ స్కూల్ రోడ్డు నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతూ ఉంటాయి,ఉదయం సెంటెన్స్ స్కూల్ ప్రారంభించే ముందు ప్రజల సంఖ్యలో ఆటోలు బైకులు రోడ్లపై వచ్చి ఆగడంతో అక్కడ అనేకమార్లు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి, ఆ వాహనాలు రద్దీగా తిరిగేటప్పుడు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అనేకమార్లు ప్రమాదాలకు గురయ్యారు, ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ శంకరన్న ఈరోజు ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఉన్నటువంటి వాహనదారులకు సలహాలు సూచనలు చేశారు, ఇకపై ఆటోలు స్కూల్ ప్రహరీ గోడ వైపు సీరియల్ గా ఆటోలలో పెట్టుకోవాలని తెలియజేశారు, ఆటో యజమానులు శంకరన్న మాటలు విన్న యూనియన్ ఆటో డ్రైవర్లు వాహనాలను వరుస క్రమంలో ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం.. వ్యక్తులపై కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 10:**విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ గోవింద్ రాజు వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలంలోని చిన వంగలపూడి గ్రామంలో గౌరీదేవి ఉత్సవాలు జరుగుతున్నందున సీతానగరం పోలీసులను బందోబస్తు అడగడంతో బందోబస్తు నిమిత్తం సీతానగరం ట్రైనింగ్ ఎస్సై బి. సురేష్ సిబ్బందితో కలిసి గౌరీ దేవి ఉత్సవాల్లో బందోబస్తుకు వెళ్ళగా శివశంకర్ సుధాకర్ ఉత్సవ కమిటీ మెంబర్స్ అమ్మవారి గుడి వద్దకు పోలీసులను రానివ్వకుండా అడ్డగించడంతో తమ విధులకు సక్రమంగా నిర్వర్తించనివ్వకుండా పోలీస్ విధులకు ఆటంకం పరిచి పోలీసులు ఇక్కడ ఉండకూడదు అంటూ పోలీసులపై దౌర్జన్యానికి దిగి పోలీసులను అడ్డగించడంతో ఉత్సవ కమిటీ మెంబర్లపై శివశంకర్, సుధాకర్ వారిపై హెడ్ కానిస్టేబుల్ గోవింద్ రాజు కేసు నమోదు చేశామని తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక భూమి ఇవ్వాలి

- పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను ఖాళీలు భర్తీ చేయాలి
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్



**రాజమహేంద్రవరం , పెన్ పవర్,నవంబర్ 10 :** స్థానిక నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ఆవరోడ్లోని మేకల కబేలా వద్ద ఉన్న స్థలాన్ని మున్సిపల్ కార్మికులకు కేటాయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకీ, 60 సంవత్సరాలు నిండిన కార్మికుల వారసులకుఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

వచ్చే గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. కమిషనర్ కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ, రాష్ట్ర ఉపాధ్య క్షులు ధనాల దుర్గమ్మ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేసిన సర్ సిపి బ్రౌన్ నిత్య స్మరణీ యుడు

- ఘనంగా సర్ సిపి బ్రౌన్ 227వ జయంతి ఉత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,10:** రాజమహేంద్రవరం ఆర్ట్స్ క్రియేటివ్ కల్చరల్ అసోసియేషన్ (రాకా) గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఎస్పీ బాలు స్మారక సాంస్కృతిక మందిరంలో(డాక్టర్ కంటే వీరన్న చౌదరి ఆసుపత్రిలో) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ యూరాలజీ వైద్య నిపుణులు 'రాకా "సాంస్కృతిక సంస్థ ఆధ్యాత్మిక సలహా విదారులు డా.టివి నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సి పి బ్రౌన్ నాడు తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా వేమన పద్యాలకు వెలుగు చూపి, తెలుగు ఇంగ్లీష్ నిఘంటువుకు ఎంతో కష్టపడి రూపకల్పన చేసి మరెన్నో గ్రంథాలకు ప్రాణం పోశారన్నారు. ఆంగ్లేయులైనా తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని, తెలుగు పండితులను పోషించా రని ఎంతోమందికి విద్యాదానం చేశారని, మచిలీపట్నం, గుంటూరుల్లో బ్రౌన్ పేర నేటికీ స్కూళ్లు ఉన్నాయన్నారు. ఆయన సేవను స్మరించుకుంటూ నేటి తరానికి పనికి వచ్చే ఎన్నో లక్షల పురాతన పత్రాల డిజిటలైజేషన్ చేస్తూ అంత్యప్రాస నిఘంటువు రూపకల్పన చేసిన డాక్టర్ అరిపిరాల్ల నారాయణరావు కి బ్రౌన్ పురస్కారం ఇవ్వటం సముచి తమన్నారు. ఎన్నో గ్రంథాలను నేటి తరానికి అందిస్తున్న డా.అరిపిరాల కృషి ని కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన తోట సుబ్బారావు మాట్లాడుతూ, డాక్టర్ అరిపిరాల నారాయణరావు సలహా మేరకే శ్రీసరస్వతీ పీఠం అమ్మవారి దేవాలయానికి 53 తెలుగు అక్షరాలను అందరికీ కనిపించేలా చెక్కించడంలో పీఠానికి ఎంతో సహాయకారిగా ఉన్నా రన్నారు. అరిపిరాలకు సిపి బ్రౌన్ పురస్కారం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పురస్కార గ్రహీత డాక్టర్ అరిపిరాల నారాయణ రావు మాట్లాడుతూ, తెలుగు పదానికి గొప్ప ప్రాచుర్యం చేసిన సి పి బ్రౌన్ పురస్కారం అందుకోవటం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, ఆయన స్ఫూర్తితో తెలుగు అక్షరం కోసం నా జీవితాంతం కృషి చేస్తామని ఈ పురస్కారానికి బాధ్యత పెరిగిందని 'రాకా' సంస్థకు ధన్యవాదాలు తెలియ జేశారు. రాకా ప్రధాన కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులు ప్రకారం సి పి బ్రౌన్ జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా జర పాలని నిర్ణయించడం గొప్ప విషయ మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుభాషకు ప్రాధాన్యతను ఇవ్వడంలో గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలియ జేశారు. ఆయనకు సభ ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో "రాకా" ఉపాధ్యక్షులు తిరుమల కృష్ణమోహన్ కోశాధికారి సూరపరెడ్డి తాతారావు, సభ్యులు కృష్ణారావు,మహమ్మద్ షా అలీ , బి ఆర్ కే మూర్తి ,గోదావరి కల్చర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఏడుకొండలు సభ్యులు ఎం రమేష్,రచయితలు జోరా శాస్త్రి , రెంటాల వెంకటేశ్వరరావు, కోనంగి శివప్రసాద్ , నూజివీడు సూరిబాబు , నిమ్మలపూడి వీర్రాజు, జి నాగేశ్వరరావు తదితరులు హాజరై వేమన పద్యాలలోని ముఖ్యాంశాలను ఆలపించి విజయవంతం చేశారు

# గిరిజనుల సాంప్రదాయ ఆహ్వానానికి ముగ్ధులైన ట్రైనీ అధికారులు



**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 10:** వై. రామవరం మండలానికి వచ్చిన ట్రైనీ అధికారులు గిరిజనుల సాంప్రదాయ ఆహ్వానానికి ముగ్దులయ్యారు. మండలంలో యార్లగడ్డ, దాలిపాడు సచివాలయాల పరిధిలో ఉన్న వివిధ అంశాలపై సర్వే చేయడానికి వచ్చిన 12 మంది ట్రైనీ అధికారులకు గిరిజనులు చేసిన సాంప్రదాయ ఆహ్వానానికి మంత్రముగ్ధులయ్యారు. గిరిజన సాంప్రదాయ ప్రకారం గ్రామములో అడుగుపెట్టిన ట్రైనీ అధికారులకు పసుపు నీళ్లు, స్థానికంగా దొరికే ఆకులు, పూలతో బొకేలు, అధికారుల నుదుట కుంకుమ దిద్దడంతో ఒకింత సంభ్రమాశ్చర్యాలకు గురి అయ్యారు. ఆహ్వానం పలకడంలో మహిళలు ముందుండి ట్రైనీ అధికారులపై పూల వర్షం కురిపించారు. ఇటువంటి సంఘటనలకు తాము ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని అధికారులు తెలిపారు.

# మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 10:**రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి అన్నారు మంగళవారం మండలం లోని జడేరు లో డ్వాక్రాగ్రూపు సంఘ సభ్యులతో ప్రభుత్వం చేపట్టిన సూప్పర్ సిక్స్ పథకాల అమలు , వడ్డీ లేని రుణాల గురించి వివరించారు .అన్ని గ్రూపు సంఘాల సభ్యులు ప్రభుత్వం నుండి వచ్చె పధాకలను సక్రమంగా ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి.రాంబాబు, బూత్ ఇంచార్జీ చెక్క.రాజారెడ్డి , గ్రామ సమైక్య అధ్యక్షురాలు పొత్తూరి.అమ్మేజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తండ్రి సంవత్సరికం కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి ఈతకుట తాతాజీ.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 10.**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తండ్రి భూపతి రాజు సూర్యనారాయణ రాజు సంవత్సరికం కార్యక్రమాన్ని సోమవారం భీమవరం పట్టణం మార్కెట్ యార్డు రోడ్డులోని డాక్టర్ కె ఎస్ రాజు ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. సంవత్సరికం కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజి,జనసేన బీజేపీ నాయకులు పాల్గొని స్వర్గీయ భూపతి రాజు సూర్యనారాయణ రాజు చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, వారి సతీమణి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ప్రధాన రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## అధికారులకు ప్రజా ప్రతినిధులకు గ్రామస్తుల విజ్ఞప్తి





**టీ నర్సాపురం, పెన్ పవర్,నవంబర్ 10 :**టీ నర్సాపురం మండల పరిధిలోని గండిగూడెం ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని, బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించాలని గండిగూడెం ప్రజలు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గండిగూడెం గ్రామ పెద్ద కొరివి శేషారావు గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ తమ గ్రామంలో సుమారు నాలుగు వందల యాభై కి పైగా కుటుంబాలు వ్యవసాయం ప్రధాన వృత్తిగా జీవిస్తున్నాయని బంధం చర్ల రోడ్డు నుండి గండిగూడెం రెండు కిలోమీటర్ల దూరం గండిగూడెం నుండి జంగారెడ్డిగూడెం రోడ్డు చింతల వరకు రెండు కిలోమీటర్లు రోడ్లు మరియు తూర్పు గూడెం నుండి టీ నర్సాపురం ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో ప్రయాణానికి ఇబ్బంది అవుతోందని అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి అంబులెన్స్ రావాలన్నా కూడా కష్టంతో కూడుకున్నదని ఈ రోడ్డు అభివృద్ధి చేసి ఇరవై ఏళ్లకు పైగా అయిందని ఈ మధ్యకాలంలో ఎవరు పట్టించుకోలేదని వారు వాపోయారు. తమ విజ్ఞప్తిని మన్నించి గండిగూడెం ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం స్పందించాలని నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో ఆర్టీసీ బస్సు గండిగూడెం మీదుగా ప్రయాణించేదని రోడ్లు బాగో లేకపోవడంతో బస్సులు రద్దు చేశారని రోడ్డు బాగు చేస్తే ఆర్టీసీ వారిని విజ్ఞప్తి చేసి బస్సు సర్వీసును కూడా పునరుద్ధరించుకుంటామని వారు అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తమ గ్రామ సమస్యలపై ఇప్పటికే పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ను కూడా కలిసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొరివి శేషారావు ,రాగం వెంకటేశ్వరరావు ,మన్యం వెంకటేశ్వరరావు,కొరివి వెంకటేశ్వరరావు, పిని బోయిన వెంకటేశ్వరరావు,సత్తెనపల్లి వినోద్,రాగం సత్యనారాయణ, పొదిల రామారావు,పొదిల చిన్ని, ఊడా కునయ్య, కొండపల్లి రాము,కొరివి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి పంట కాలువ లోకి దూసుకెళ్లిన బొలెరో వాహనం.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 10.** తమిళనాడు నుండి తాడేపల్లిగూడెం మామిడికాయల లోడుతో వస్తున్న బొలెరో వాహనం, తాడేపల్లిగూడెం ఎన్ఐటి కాలేజీ సమీపంలో నేషనల్ హైవేకి అనుకుని ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ నిద్రమత్తులో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదం చూసి పక్కనే ఉన్న రైతులు వచ్చి డ్రైవర్ ను క్లినర్ ని బయటకు తీయటం తో ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

# యూరియా కోసం ఆందోళన వద్దు ఎమ్మెల్యే బత్తుల...



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 10:**యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.

కోరుకొండ మండలం గాదరాడ గ్రామం లో సోమవారం రాజానగరం నియోజకవర్గ ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు,డైరెక్టర్లు సంఘ సీఈఓ లు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ల త అయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఎట్టి పరిస్థితిల్లో రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చూస్తుందని, రైతులు ఆందోళన పడనవసరం లేదని రాష్ట్రంలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు ప్రాథమిక సహకార సంఘాలవారీగా ఆయన యూరియా నిల్వలను ఆయన ఆరా తీశారు. ఈ విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూస్తామని చెప్పారు

అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని అన్నారు. అవసరమైతే పరిస్థితిని వ్యవసాయ శాఖా మంత్రికి , ఉన్నతాధికారుల దృష్టికి తెస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం, కోరుకొండ మండలం, రాజానగరం మండలం వ్యవసాయ శాఖ అధికారులు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు , డైరెక్టర్లు, సెక్రటరీలుసహకార పరపతి సంఘాల చైర్మన్లు,డైరెక్టర్లు, సెక్రటరీలు పాల్గొనారు

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు -ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 10 :** ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు. సోమవారం జీలుగుమిల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది అక్రమ దారులు తన పేరు ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని తెలిపారు .ఇలాంటివారు పై వెంటనే తగిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు. తన పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడిన వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు .అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారి శేషమని ఎమ్మెల్యే తెలిపారు. ఇసుక మాఫియా పై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ఎఫెక్ట్ ట్రాన్సిస్టర్లలో సెమీ కండక్టర్లు కీలక పాత్ర.








★ హైదరాబాద్ ఐఐటి ఆచార్యులు డాక్టర్ సురేష్ కుమార్ గార్లపాటి.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ నవంబర్ 10.** ఫీల్డ్ ఎఫెక్ట్ ట్రాన్సిస్టర్లలో సెమీ కండక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని హైదరాబాద్ ఐఐటి ఆచార్యులు డాక్టర్ సురేష్ కుమార్ గార్లపాటి తెలిపారు. ఏపీ నిట్ లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏఎన్ఆర్ఎఫ్ పిఏఐఆర్ అనే అంశంపై సోమవారం గెస్ట్ లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ పరికరాలను విద్యాసంస్థలు, పరిశ్రమలు ఎక్కువగా వినియోగిస్తున్నాయన్నారు. ఈ ప్రింటెడ్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు తక్కువ ధరకే లభించడంతోపాటు అన్ని రకాల సబ్ స్ట్రైట్ లకు ఎంతో అనుకూలంగా ఉంటాయని వివరించారు. మరో ముఖ్య అతిధి హైదరాబాద్ ఐఐటి ఆచార్యులు డాక్టర్ నరేంద్ర కుర్రా మాట్లాడుతూ మానవాళికి అత్యంత అవసరమైన విద్యుత్ శక్తిని సౌర, పవన, బయోమాస్, సముద్ర ఉష్ణ, జియో ఉష్ణ వంటి వనరుల నుంచి పొందవచ్చన్నారు. ఆయా వనరుల లక్ష్యం ఒక రకమైన శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడమేనని తెలిపారు. విద్యుత్ శక్తిని సరఫరా చేయడంలో బ్యాటరీలు సూపర్ కెపాసిటర్లు ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. కార్బన్ ఉద్గారాలను అరికట్టడానికి, నికర జీరో దిశలో పయనించడానికి విద్యుదీకరణ ఒక మార్గమని తెలిపారు. విద్యుత్ శక్తి నిల్వ, సాంకేతికతలలో చారిత్రక పరిణామాలు, లి- అయాన్ బ్యాటరీలతో ముడిపడి ఉన్న ప్రస్తుత సవాళ్లు, వాటి పరిష్కారాలు గురించి వివరించారు. పరిశోధక విద్యార్థుల సందేహాలను వారు నివృత్తి చేశారు. అనంతరం అతిధులను ఆచార్యులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ సంతోష్ బెహ్రా కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ వీరేశ్ కుమార్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సంతోష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ పెద్దపాటి శంకర్, డాక్టర్ అల్లంశెట్టి శ్రీకాంత్, డాక్టర్ అమరేంద్ర రెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ తపస్, డాక్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండల సమస్యలను సివిల్ సప్లై మినిస్టర్ దృష్టికి...





జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మందా సుబ్రహ్మణ్యం..

**ఎటపాక,పెన్ పవర్,నవంబర్ 10** :అల్లూరి జిల్లా ఎటపాక మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మందా.సుబ్రమణ్యం సోమవారం జనసేన పార్టీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు,ఎటపాక మండల పరిధిలోని 29 రేషన్ షాపులు ఉన్నాయని, అందులో 16 రేషన్ షాపులకు ఆన్లైన్లో చేశారని,మిగతా 13 రేషన్ షాపులకు ఆన్లైన్లో చేయలేదని సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కు ఫిర్యాదు చేశారు, ఆన్లైన్లో కానీ రేషన్ షాపుల వద్ద వృద్ధులకు రేషన్ బియ్యం ఇవ్వకపోవడంతో వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి కార్డులు ఆన్లైన్ కాకపోవడంతో సమస్య తెలుస్తుంది అని తెలిపారు, రేషన్ దుకాణాల వద్ద వృద్ధులకు తంబు పడకపోవడంతో సిగ్నల్స్ సరిగా లేవని రేషన్ షాపుల యజమానులు వృద్ధులను తిరిగి ఇంటికి పంపుతున్నారని తెలిపారు,అదేవిధంగా నెల్లిపాక గ్రామంలో నివసిస్తున్న ఎస్సీ కాలనీలకు సిసి రోడ్లు మరియు డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు, స్పందించిన మినిస్టర్ వెంటనే గ్రామపంచాయతీ అభివృద్ధి శాఖ అధికారులకు చరవాణి ద్వారా సమాచారాన్ని తెలియజేసి సిసి రోడ్లు మరియు డ్రైనేజీల పై ఇచ్చిన సమస్యను త్వరితనే పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు,

## రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలి




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 10:** మండలంలో రామవరం గ్రామపంచాయతీ పరిధి రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రంగవల్లి నగర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఈ రంగవల్లి నగర్ భూమి సాధించడం కోసం ఎన్నో పోరాటాలు, గొడవలు, కొట్లాటలు, కేసులు, నిర్బంధాలు ఎదుర్కొని పేద ప్రజలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి మైనార్టీ)లకు ఇళ్ల స్థలాలుగా పంచిపెట్టామని ఆయన తెలిపారు. అప్పటినుంచి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు చుట్టూ ఈ రంగవల్లి నగర్ కు మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రాలు అందిస్తూనే ఉన్నామన్నారు. కానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది రాజకీయ నాయకులు వచ్చిన ఈ రంగవల్లి నగర్ కు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇక్కడ సుమారు 300 కుటుంబాలు కాపురాలు ఉంటున్నారన్నారు. ఆ కుటుంబాల్లో చిన్న చిన్న పిల్లలు కూడా ఉన్నారని ఆ పిల్లలకు ఒక అంగన్వాడి స్కూలు నిర్మించాలని అలాగే బడి ఈడు పిల్లలు చాలామంది ఉన్నారని, ఆ పిల్లలు హైవే మీదుగా నడుచుకుంటూ స్కూల్ లకు దూరంగా వెళ్ళవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకొని ఈ రంగవల్లి నగర్ పై దృష్టి సారించి, అంగన్వాడి స్కూలు, మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, సూరిబాబు, దేవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్,ఐఎఫ్ఎస్ అధికారుల ఫీల్డ్ విజిట్





**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 10 :** మండలంలో యార్లగడ్డ, దాలిపాడు పంచాయితీల పరిధిలో సచివాలయాలను పంచాయితీల పరిధిలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు సోమవారం ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది.

మండలంలోని యార్లగడ్డ,దాలిపాడు పంచాయతీలకు ట్రైనింగ్ లో భాగంగా 12 మంది ట్రైనీ అధికారులు ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది. ఈ అధికారులు నవంబర్ 15వ తేది వరకు మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్యం, పోషణ, స్వయం సహాక సంఘాలు, విద్యా వంటి అంశాలపై పరిశీల జరుపనున్నారని తెలిపారు. ముందుగా గ్రామ ప్రజలు, పంచాయతీ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడి గ్రామస్థాయి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అధికారులలో రుత్విక్ రంజన్( ఐఏఎస్), బిమ్ లుక్ తివారి (ఐఆర్ఎస్ - ఐటీ), ( ఫైనల్ ఐఏఎస్), ఆకాష్ చావుడా (ఐపిఎస్), గౌరవ్ పటేల్ (ఐ ఆర్ ఎస్ -కస్టమ్స్ ), దివ్యాన్సీ పాండ్యా (ఐ ఆర్ ఎస్ -ఐ టి) పిదక్ సింగ్ (ఐపీఎస్ ), సబ్బన్ అభినవ శర్మ (ఐపీఎస్ ), అఖిలేష్ సింగ్ (ఐఆర్ఎస్), సిమ్రాన్ సాహు (ఐఆర్ఎస్- ఐటి), సౌరబ్ శేఖర్ (ఐఎఫ్ఎస్) ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే బాపన్న దొర, తాసిల్దార్ పి. వేణుగోపాల్, నీతి అయోగ్ అస్పిరేషనల్ బ్లాక్ ఫెలో లవన్ రెడ్డి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల కుటుంబాలకు ఉపాధి జాబ్ కార్డుల జారీ

★ పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో హర్షం.



**ఏలూరు నవంబర్ 10 పెన్ పవర్ :** పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా పునరావాస కాలనీలకు మారిన కుటుంబాలకు కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు అందించారు. పోలవరం,చింతలపూడి నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో తమకు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు అవి బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిర్వాసితులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకే జాబ్ కార్డులు మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆధికారులకు చెప్పటమే కాకుండా, సమస్య పరిష్కారం అయ్యేవరకూ నిరంతరం పట్టువదలని విక్రమార్కుడులా కృషి చేయడంతో జాబ్ కార్డుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పునరావాస కాలనీల్లో ఉంటున్న ఉపాధి హామీ కార్మికులకు తాజాగా కొత్త చిరునామాలతో అధికారులు జాబ్ కార్డులు అందించారు. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల విషయంలోగానీ, పరిహారం విషయంలోగానీ, పునరావాస సౌకర్యాల విషయంలోగానీ, తమ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, తమకు న్యాయం చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఈ సందర్భంగా నిర్వాసిత కాలనీల్లో ఉంటున్న కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకోసం సొంత ఊళ్ళు వదిలి, కొత్తగా నిర్మించిన కాలనీలకు వచ్చిన తాము, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కొత్త చిరునామాకు మారకపోవడంతో పనులు చేసుకోలేక, ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో ఇప్పుడు కొత్త జాబ్ కార్డులు వచ్చాయని, ఎంపీ మేలు మర్చిపోలేమని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు.

## నవంబర్ 17 నుండి 30 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రారంభం

జిల్లాలో సాన్స్ ప్రోగ్రాం గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10**

న్యుమోనియా, కుష్ఠ వంటి వ్యాధులు పూర్తిగా నివారించగలివేనని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "సాన్స్ ప్రోగ్రాం ద- 2025 గోడ ప్రతులను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ లతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం 2019 నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చిందని, ఈ సంవత్సరం 'న్యుమోనియా నహీ - తో బచ్చున్ సహీ' అనే నినాదంతో నవంబర్ 12 నుండి ఫిబ్రవరి 28 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు.

జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సు గల 1,27,074 మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కమిటీ హెల్త్ ఆర్గనైజర్లు లు ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారని వైద్య అధికారులు తెలిపారు. న్యుమోనియా లక్షణాలు గల పిల్లలకు తక్షణ చికిత్స అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. తల్లిపాలు, పోషకాహారం, పరిశుభ్రత, సమయానికి టీకాలు వేయించుకోవడం వంటి చర్యలతో న్యుమోనియా నివారణ సాధ్యమని వివరించారు. పిహెచ్సిలు ,సిహెచ్సిలు లలో అవసరమైన మందులు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు, నెబిలైజర్లు అందుబా టులో ఉంచినట్లు తెలిపారు.

లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ – నవంబర్ 17 నుండి 30 వరకు

తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయి ను నవంబర్ 17 నుండి 30 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మైక్రో బాక్టీరియా లెప్రీ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే చర్మవ్యాధిని పూర్తిగా నయం చేయగలమని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. చర్మంపై స్మర్శలేని మచ్చలు, బొడిపెలు, నరాల సమస్యలు గల వారు సమీపంలోని పీహెచ్సీలు, సిహెచ్సిలు లను వెంటనే సంప్రదించాలన్నారు. చికిత్స, మందులు ప్రభుత్వ ఆసుపత్రు లలో పూర్తిగా ఉచితమని చెప్పారు. ఈ కార్యక్రమాలలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, డీఎంహెచ్వో డా. కె. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్వో ఎన్. వసుంధర, ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# అడ్డతీగల అటవీ క్షేత్ర అధికారి కార్యాలయంలో అమరవీరులకు ఘన నివాళి...






**అడ్డతీగల,పెన్ పవర్,నవంబర్ 10:** సోమవారం అడ్డతీగల అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో విధులలో ప్రాణ త్యాగం చేసిన,అమరవీరులకు ప్రతి సంవత్సరం నవంబర్ 10 వ తేదీన అమరవీరుల దినోత్సవం ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగానిర్వహిస్తున్నామని, అడ్డతీగల క్షేత్రాధికారి సహేంషా తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న రాజమండ్రి కి చెందిన పందిళ్ళపల్లి. శ్రీనివాస్ అనే క్షేత్రాధికారి అడవి దొంగ వీరప్పన్ చేతిలో 1991 సంవత్సరంలో ప్రాణాలు కోల్పోయారని, అప్పటినుండిప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహిస్తుందని అడ్డతీగల క్షేత్రాధికారి సహేంషా తెలిపారు. కార్యక్రమానంతరం అటవీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్10:** స్థానిక కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన మహోత్సవం జరిగింది. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు హాజరై ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, జగ్గంపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, బీసీ నేత పీలా మహేష్, వైభోగల శ్రీనివాస్ యాదవ్, నలమాటి ఆనంద్, వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్ , బాలు రెడ్డి, పురంశెట్టి వీరబాబు, చెలికాని హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక నిమిషాల్లోనే ఇంటి పన్నులు చెల్లింపులు

* కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10**

జిల్లా ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం రూపొందించిన "స్వర్ణ పంచాయతీ" ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించే సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో "ఇంటి పన్ను చెల్లింపుల అవగాహన పోస్టర్" ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కొత్త విధానం ద్వారా కేవలం ఫోన్‌లో క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఇంటి పన్నులు సులభంగా చెల్లించవచ్చుని, చెల్లించిన వెంటనే రశీదు ఫోన్‌లోనే అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఇకపై గ్రామ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రజలు సొంతంగా ఇంటి నుంచే పన్నులు చెల్లించే సౌకర్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లోనే రూ.73 లక్షల మేర పన్నులు ఈ ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించబడ్డాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విధానం ద్వారా పన్నుల చెల్లింపులో పారదర్శకత, ఖచ్చితత్వం, భద్రత పెరిగాయని ఆమె వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ డిజిటల్ సేవలు ప్రజలకు సమయపాలనతో పాటు పారదర్శక పాలనకు దోహదం చేస్తున్నాయని చెప్పారు. ఇంటి పన్నుల చెల్లింపుల వివరాలు, చెల్లించిన మొత్తం, రశీదు అన్నీ ఆన్లైన్‌లో సులభంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి వి. శాంతమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపుల విధానం వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి పోస్టర్‌ను ఆవిష్కరించి, ప్రజలందరూ ఈ కొత్త డిజిటల్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి పన్నులు చెల్లించడానికి లింక్ "మీ ట్యాక్స్ %-% మీకు భరోసా" అనే నినాదంతో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు.

# శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద మహా అన్న సమారాధన.





## శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో.

**కిర్లంపూడి,పెన్ పవర్, నవంబర్ 10:**మండల కేంద్ర మైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం భారీ కార్తీక వన సమారాధన నిర్వహించారు.శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహాయ సహకారాలతో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భారీ స్థాయిలో మహా అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు బాదంపూడి నారాయణమూర్తి శర్మ,వైద్యనాథ శర్మ, సూరిబాబు శర్మలు స్వామివారికి పంచామృత అభిషేకము, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం,వేలంక,
గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలివచ్చి అన్న ప్రసాదములు స్వీకరించారు. స్వాములకు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ శతచండీ రుద్ర యాగ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ రామకుమార్ కార్తీక వన సమారాధన ప్రాముఖ్యతను భక్తులకు వివరిండమే కాకుండా,గత 12 సంవత్సరాలుగా ఆలయం వద్ద అన్న సమారాధన ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సహాయ సహకారాలతో గత 12 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో భవిష్యత్తులో కూడా ఈ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు,సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రత్యేక సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్,జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు,యువ నాయకులు తోట తరుణ్,కమిటీ సభ్యులు శరకణం వీరభద్రరావు,కాళ్ళ సత్యనారాయణ, చదలవాడ బాబి, పెంటకోట మూర్తి, పెంటకోట శ్రీరామ్, తూము కుమార్ ,బుద్ధ సాయిబాబు, వేగి రామకృష్ణ,పాముల వీర బాబు, శరకణం తాతాజీ, కిట్టబాబు, దాడి పెదబుజ్జి,
గౌతు జగన్నాథరావు, గౌతు చిన్న,కొడేల నల్లబ్బాయి, కపిలవాయి సూరిబాబు,
మళ్ల నాగబాబు,ఎల్లపు నానాజీ,నైదాన రఘు,గునూరి సందీప్,పెంటకోట సత్తిబాబు, అతికంశెట్టి సత్తిబాబు, సంఘన వెంకటేశ్వరరావు దిడ్డి బ్రహ్మాజీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరవరంలో వైభవంగా నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్టాపన.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 10:**కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం స్థానిక పశు వుల ఆసుపత్రి ప్రక్కన ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు మాదారపు వీరబాబు, సుబ్బారావు, గౌరీ శంకరు,పిడుగు జయ,పులి రంగారావు,మట్టె కొండబాబు కూనపు రెడ్డి వీర వెంకట సత్యనారాయణ దంటా వెంకన్న,లోక రెడ్డి గణేష్,తులా గోవిందు,అచ్చిరెడ్డి, శేషగిరిరావు, దంటా వెంకట సూరిబాబు గ్రామ పెద్దలు సహకారాలతో ఏర్పాటు చేసారు.పెద్దాపురం వాస్తవ్యులైన శిల్పి గరగా వీరబాబు తో విగ్రహాన్ని తయారు చేయించి సోమవారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్,మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ,ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్,జేజేలు గురువు గొల్లపల్లి సూరిబాబు చలపాక శివప్రసాద్ పలువురు పాల్గొనారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట చేయడం శుభ సూచకమన్నారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనారు. రాజుపాలెం,వీరవరం పరిసరాల గ్రామాల భక్తులు తరలి వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

# అన్నా క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 10:** జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ సోమవారం అన్నా క్యాంటీన్ కు దాత కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు బొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గారగా గోవిందు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, రాయి సాయి, పీలా మహేష్, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, య ల్లమిల్లి సీఎం, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, మాజీ ఎంపీటీసీ అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరం తెలుగు తమ్ముళ్లు జోష్..

* రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా నిలపాల అరవాల రాజు, రాష్ట్ర కాపు వెల్ఫేర్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ గా గంగిశెట్టి సూర్య సత్యనారాయణ నియామకం..
* రాజానగరం నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తాం.. నూతన డైరెక్టర్లు..
* 2029లో బొడ్డు వెంకటరమణ చౌదరిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 10:** రాజానగరం నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు నూతన ఉత్సాహం నెలకొంది. సోమవారం ఉదయం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా నిలపాల అరవాల రాజు, రాష్ట్ర కాపు వెల్ఫేర్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ గా గంగిశెట్టి సూర్య సత్యనారాయణ నియమించారు. ఈ సందర్భంగా రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఎన్నికైన డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన డైరెక్టర్లు మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని 2029 అసెంబ్లీ అభ్యర్థిగా బొడ్డు వెంకటరమణ చౌదరిని కూటమి తరపున అఖండ మెజారిటీతో గెలిపించుకునే దిశగా పనిచేస్తామని డైరెక్టర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వై రామవరం వారపు సంతను సందర్శించిన ట్రైనీ ఆఫీసర్స్





**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 10 :** మండలంలో ఫీల్డ్ సర్వేకు వచ్చిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు సోమవారం వైరామవరంలో జరిగే వారపు సంతను సందర్శించారు.
వారపు సంతలో జరిగే వ్యాపార లావాదేవీలను పరిశీలించారు. వ్యాపారులను పలు విషయాలుఅడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మహిళ అధికారులు వారపు సంతలో అమ్మే గాజులు, పూసలు,గిఫ్ట్ ఆర్టికల్స్ ను కొనుగోలు చేశారు. వారపు సంతకు తీసుకువచ్చే వస్తువులను ఎక్కడ నుండి తీసుకువస్తారని వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు వారపు సంతను సందర్శించి వ్యాపారుల దగ్గర పలు వస్తువులను కొనుగోలు చేయడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. వీరి వెంట మండల తహసిల్దార్ పి. వేణుగోపాల్,ఎంపీడీవో కే. బాపన్న దొర,ఏపీవో సాయిబాబా,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# రాజుపాలెం-రామవరం రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించేలా చూడాలి.

ఎంపి, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు జనసేన నాయకులు వినతి.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 10:** రాజుపాలెం నుండి రామవరం రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే చేపట్టేలా చూడాలని కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ కు కిర్లంపూడి మండలం జనసేన నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు.కిర్లంపూడి మండలం రాజుపాలెం నుండి జగ్గంపేట మండలం రామవరం వరకు దాదాపు 20 గ్రామాల కనెక్టింగ్ ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు గత వైసిపి ప్రభుత్వం మొదలుపెట్టి నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, కాలేజ్ స్టూడెంట్స్,ఇదే రోడ్డుపై ఆధారపడ్డ ఆయా గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఆద్వానంగా ఉన్న రోడ్డు ప్రస్తుత దుస్థితిని వీడియో,ఫొటోలతో సహా చూపించి సమస్య తీవ్రతను ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కి వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసికెళ్లి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ని ఆయా గ్రామాల జనసేన పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్,తామరాడ గ్రామ ఎంపీటీసీ గోకెడ రాజా,పుష్కర డిసి, జనసేన కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు కాకిలేటి బాబ్జి,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దేగల విజయ్,జగ్గంపేట మండల యువత అధ్యక్షుడు మొగిలి గంగాధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు జయబాబు,వీరవరం గ్రామ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మలిశెట్టి గణేష్, బూరుగుపూడి,గోనేడ గ్రామ జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాస్,జోకా విజయ్,గండి విజయ్,కొమ్మిరెడ్డి చక్రధర్,నాతిపాము ఏసు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం నందు మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 10.**
కృషి విజ్ఞాన కేంద్రం వెంకటరమణ గూడెం, డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం నందు మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్య (%ూా్ూా%) అనగా అట్రాక్టింగ్ అండ్ రిటైనింగ యూత్ ఇన్ అగ్రికల్చర భాగంగా జరిగిందని డాక్టర్ పి. విజయలక్ష్మి సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలోని భాగంగా పూలతో ఫోటో ఫ్రేమ్ లో తయారీ విధానం పై డాక్టర్ ఈ రేఖ శాస్త్రవేత్త ఉద్యాన విభాగం పువ్వులను ఎండబెట్టే విధానం ఎండిన తర్వాత దానిని ప ఫోటో ఫ్రేమ్ లోలో అతికించే విధానంపై అవగాహన ఇచ్చారు. తదుపరి చిరుధాన్యా ల ఆవశ్య గతను ఎంతో ఉందని వివరించి అందరికీ నచ్చే బిస్కెట్ల తయారీ విధానం పై అవగాహన కల్పించారు. ఈ విధంగా ఇంట్లో ఉండే మహిళలకు ఉపాధి కలగ చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె అర్చన శాస్త్రవేత్త విస్తరణ విభాగం మరియు డాక్టర్ బి పెదబాబు మరియు మార్కగూడెం మరియు తాడేపల్లి చెందిన మహిళలు పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా శిక్షణను తెలుసుకున్నారు.

# అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్యరెడ్డికి కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కైవల్య రెడ్డి అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్ సంస్థ 2029లో చేపట్టబోయే అంతరిక్ష యాత్రలో ఆస్ట్రోనాట్ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందనలు తెలిపారు.
సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆస్ట్రోనాట్ అభ్యర్థి కైవల్య రెడ్డి మర్యాద పూర్వకంగా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, కైవల్య రెడ్డి సాధన తూర్పు గోదావరి జిల్లా కు మాత్రమే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. అంతరిక్ష రంగంలో మహిళగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినంద నీయమని పేర్కొన్నారు.కైవల్య రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కైవల్య తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం, కృషి ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఇర్రిపాక శివ కేశవుల ఆలయాలను దర్శించుకున్న అరుణాచల మాధవి అమ్మ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 10 :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానం మేరకు ప్రముఖ నాయనార్ల చరిత్రకారిణి, ఆధ్యాత్మిక ప్రవచనకర్త, అరుణాచల మాధవి అమ్మ సోమవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన ఉన్న శివ కేశవుల క్షేత్రం దర్శించుకున్నారు. వారికి ఆ క్షేత్రం యొక్క విశిష్టత కోటి పార్థివ లింగాలు తయారుచేసి ఏలేరు నదిలో నిక్షిప్తం చేయడం, శివ కేశవుల విగ్రహ ప్రతిష్ట, త్వరలో జరగబోయే కోటి రాతి లింగాల ప్రతిష్ట గురించి, ఆలయ విశిష్టత గురించి, మాధవి అమ్మ కి ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవి అమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చాలా ఆధ్యాత్మిక సంపదను పొందిన వ్యక్తి, వారి యొక్క సేవలు ఆ పరమేశ్వరుడు వెంకటేశ్వర స్వామి వారి స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి తదితరులు ఉన్నారు.

# నరసన్న దీపోత్సవములో రవి శివప్రసాద్ దంపతులు..

స్వామివారికి పాదాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 10:** ప్రసిద్ధి చెందిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్తీక మాసం సందర్భంగా నెలరోజులపాటు కార్తీకదీపం దీపోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేంక రవి శివప్రసాద్,కాంతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్లకు దీపాలు వెలిగించి స్వామి వారి పాదాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితులచే . ఈ కార్యక్రమంలో శెంక రామకృష్ణ సీతామహాలక్ష్మి దంపతులు, వీరబాబు సురేఖ దంపతులు, కార్తీక్, బన్నీ మరియు కటకం చలం, కర్రీ గణేష్, బదిరెడ్డి దొర, బడగల్లపాటి శ్రీను, కామిశెట్టి దొరబాబు, పచారి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 12 కోట్లతో 9వ డివిజన్ లో అభివృద్ధి పనులు

* రూ. 14 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శంఖుస్థాపన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 10:**
కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 9వ డివిజన్లోనే సుమారు రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 9వ డివిజన్ మహాలక్ష్మీ అమ్మ వారి ఆలయం రోడ్డులో రూ. 14 లక్షలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 9వ డివిజన్ కు సంబంధించి రూ. 36 కోట్లతో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ డివిజన్లోనే రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సారధ్యంలో నగరం అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల అవసరాలకు గుర్తించి ఆ మేరకు అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 10:** జగ్గంపేట వైసిపి కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండలం వైసిపి అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద ప్రజలు, పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడతారన్నారు. రానున్న రోజులలో ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య, అందని ద్రాక్షగా మారుతుందని మెడికల్ కాలేజీ సీట్లు కూడా పేద ప్రజలకు దొరకవు అని ఆయన వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన విధంగా వాళ్ళ నాయకులకు దోసి పెట్టే విధంగా జీవోలు కార్యాచరణలు ఉంటున్నాయన్నారు. ఈనెల 12వ తేదీన జగ్గంపేట శివారు కాకినాడ రోడ్డులో కోనేటి చెరువు దగ్గర నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ర్యాలీ జరుగుతుందని జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, జిల్లా ఐటీ విభాగం మొగిలి శ్రీనివాస్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరటూరి వీర్రాజు, మండల ఉపాధ్యక్షులు భూమాడ గణపతిరావు, జగ్గంపేట సోషల్ మీడియా అధ్యక్షుడు కాపవరపు రమణ, జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి నక్కరాజు వీరబాబు, సీనియర్ నాయకులు పాలిపిరెడ్డి సత్తిబాబు, గాది కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోండ్రు అమృతరావు, జగ్గంపేట మండలం క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు బోదిరెడ్డి రాజేష్, నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు గేద్దం సురేంద్ర, నంగన నాని, నకిరెడ్డి ప్రసాద్, మేడిశెట్టి సింహాచలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాబోయ్ వీధి కుక్కలు బాబోయ్ ఇంటి పై కప్పులపై కోతులు...

కోతులను తరిమికొట్టి కుక్కల నుంచి రక్షణ కల్పించాలి..





**ఎటపాక పెన్ పవర్ నవంబర్ 10:**ఎటపాక మండల పరిధిలోని పలు గ్రామాలలో ఒకపక్క వీధి కుక్కలు మరోపక్క కోతులు తో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఇంట్లో నుంచి బయటికి రాలేక పోతున్నారు, కుక్కలు వీధులలో గుంపులు గుంపులుగా తిరుగుతూ అటుగా వచ్చిన వారిపై దాడి చేస్తున్నాయి, కోతులు గుంపులు గుంపులుగా చేరి ఇండ్లపై నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇంట్లో మనుషులు లేని సమయంలో ఇంట్లోకి వెళ్లి నానా రచ్చ రచ్చ చేస్తున్నాయి, ఇటీవల గత కొన్ని నెలల క్రితం నెల్లిపాక గ్రామంలో వీధి కుక్కలతో పాటు కోతుల బెడద ఎక్కువగా గ్రామస్తులు ఇంటింటికి కొంత సొమ్మును సేకరించి కోతులు పట్టే బోనులను తయారు చేసి కోతులను అటవీ ప్రాంతంలో వదిలేశారు, అయినా కోతులు మందల మందులు పుట్టుకొచ్చి నెల్లిపాక గ్రామాన్ని పూర్తిగా కోతులు పరిపాలించే విధంగా మారింది,నివాస గృహాలపై కోతులు హల్చల్ చేస్తుంటే గ్రామ వీధులలో కుక్కలు ప్రజలపై కర్కసంగా దాడులు చేస్తున్నాయి, ప్రజలకు ఏమైనా పరవాలేదు అనే విధంగా పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారు, ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడదను కుక్కల దండును తరిమికొట్టే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు,

# పీజీఆర్ఎస్ కు 449 అర్జీలు..



జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 10:**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి చెప్పారు %-% ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందిన ప్రతి అర్జీని నాణ్యతతో, గడువులోపే పరిష్కరించాలి అనిసోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ షణ్మోహన్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ మానీషా,హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్. శ్రీధర్, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణి, డీపీవో వి. రవికుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన మొత్తం 449 అర్జీలు ఈ సమావేశంలోస్వీకరించబడ్డాయి. వీటిలో ,బియ్యం కార్డులు,పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు,ఇళ్ల స్థలాలు,భూమి వివరాలు, రీ-సర్వే, డ్రెయిన్లు,కాలువల పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల లబ్ధివంటి అంశాలు ఉన్నాయి. “ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదిక ద్వారా ప్రభుత్వ సంకల్పం ఫలితాన్ని ప్రజలకు చేరవేయాలి” అని. అధికారులు అర్జీలపై సమగ్ర విచారణ జరిపి, గడువులోపే పరిష్కారం ఇవ్వాలి అని స్పష్టం చేశారు. అర్జీలను జిల్లా స్థాయిలో ఆడిట్ చేసిన తర్వాత, వాటిని రాష్ట్రస్థాయిలో కూడా ఆడిట్ చేయబడుతుందని తెలిపారు.

## 50 మంది విద్యార్థులను కాపాడి తనువు చాలించిన స్కూల్ బస్ డ్రైవర్





**ఆలమూరు, పెన్ పవర్,నవంబర్ 10:**రాజమండ్రి గైట్ ఇంజనీరింగ్ కళాశాల బస్ డ్రైవర్గా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలోని మడికి గ్రామానికి చెందిన దెందుకూరి నారాయణరాజు (60) పనిచేస్తున్నాడు. సోమవారం విద్యార్థులను గైట్ ఇంజనీరింగ్ కళాశాలకు బస్సులో తరలిస్తుండగా మడికి 216ఏ జాతీయ రహదారిపై వెళుతూ డ్రైవర్ నారాయణరాజు అస్వస్థతకు గురయ్యాడు. అకస్మాత్తుగా నారాయణ రాజుకు గుండెపోటు రావడంతో బస్సును మధ్యలోనే క్షణాల్లో ఆపి క్రిందకు దిగి జాతీయ రహదారి డివైడర్ లో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. విద్యార్థులు గమనించి సేఫ్టీ హైవే పెట్రోలింగ్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు క్షణాల్లో చేరుకుని ఆసుపత్రికి తరలించే లోపే ఆయన ప్రాణాలను కోల్పోయారు. అయితే డ్రైవర్ నారాయణరాజు తాను చనిపోతూ 50 మంది విద్యార్థులను ప్రాణాపాయం నుంచి రక్షించినందుకు స్థానికులు పలువురు అభినందన పూర్వక నివాళులు అర్పిస్తున్నారు. విద్యార్థులతో గౌరవంగా ఉన్న నారాయణరాజు వారి కళ్ళ ఎదుటే చనిపోవడం వారు జీర్ణించుకోలేక వాపోయారు.

## సి. పి. బ్రౌన్ తెలుగు భాషా కోసం చేసిన సేవలు మరువలేనివి.

డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా?బి.గోవిందరాజులు.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 10.** డా వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో సి.పి.బ్రౌన్ గారి జయంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి. పి. బ్రౌన్ గారి చిత్రపటానికి విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా?బి.గోవిందరాజులు సి. పి. బ్రౌన్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. సి. పి. బ్రౌన్ గారి జీవిత చరిత్రను మరియు తెలుగు భాషా కోసం ఆయన చేసిన సేవ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి డా?బి.గోవిందరాజులు వివరించారు. అంతే గాక బ్రౌన్ తన వ్యక్తిగత సమయాన్ని, సొంత డబ్బును లక్షల రూపాయలలో ఖర్చు చేసి నిఘంటువుల రూపకల్పన, గ్రంథ పరిరక్షరణ కోసం గ్రంథాలయాలు ఏర్పాటు చేసారు. వాటి మూలంగా తెలుగు పరిశోధనకు, పండితుల చర్చలకు కేంద్రంగా వేమన పద్యాలు, వసుచరిత్ర, మనుచరిత్ర, ఆంధ్రమహాభారతము వంటి ముఖ్య గ్రంథాలను ప్రచురించి వాటికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి తెలుగు సాహిత్యానికి ఎన్నో సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా?మాధవి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా? సూర్యకుమారి, ఇతర ఉన్నత అధికారులు మరియు భోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం,, పెన్ పవర్, నవంబర్ 10 :**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా, మొత్తం 24 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 6, రెవెన్యూకి 5, టౌన్ ప్లానింగ్ కి 2, పబ్లిక్ హెల్త్ కి 6, వార్డు సచివాలయాలకు 5 ఉన్నాయి. ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కమిషనర్ అన్నారు. ఫిర్యాదుదారుల నుంచి కచ్చితమైన ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. ఒకే సమస్యకు సంబంధించి ప్రజలు పలుమార్లు అర్జీలు అందజేయాల్సిన అవసరం లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలకు లోబడి లేని వాటి గురించి అర్జీదారులకు తెలియజేయాలన్నారు. మీకోసం పోర్టల్, 1100 టోల్‌ఫ్రీల ద్వారా వచ్చే అర్జీలను వేగంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు.

మార్మోగిన శివనామ స్మరణ.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్10:**ఓం నమశ్శివాయ హరహర మహాదేవ శంభోశంకర వంటి శివనామస్మరణతో కోటిపల్లి పుణ్యక్షేత్రం శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయం మార్మోగింది కార్తీక మాసం మూడవ సోమవారం రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తెల్లవారుజామున గౌతమి గోదావరి లో పుణ్య స్నానమాచరించి సోమేశ్వరస్వామి దర్శించుకున్నారు కార్తీకమాసం పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడం తో భక్తులు అధిక సంఖ్యలో సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మండలంలోని కోటిపల్లి గంగవరం పామర్రు,యండగండి గ్రామంలో శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి మండల కేంద్రమైన కే గంగవరం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయం ఆలయ అర్చకులు అభిషేకాలు అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు అన్న సమారాధన ఏర్పాటు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కే గంగవరం మండలం యండగండి గ్రామంలో సోమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాతకోట గ్రామంలో లోపాముద్ర అంబ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు అభిషేకాలు నిర్వహించారు అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అటల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచాలి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 10:**అటల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని అభివృద్ధి చేయవచ్చునని పాల్ ల్యాబ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.కిషోర్‌బాబు, టీచ్‌టూల్ స్టేట్ అబ్జర్వర్ మాధవీలతలు పేర్కొన్నారు. ఆలమూరు మండలం మూలస్థానం జెడ్పీ ఉన్నత పాఠశాలను వారు సోమవారం సందర్శించారు. పాఠశాలలో అటల్ ల్యాబ్ వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి, సైన్స్ టెంపర్‌మెంట్‌ను డవలప్ చేయడానికి అటల్ ల్యాబ్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అటల్ ల్యాబ్స్ వినియోగాని పెంచేందుకు తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. అటల్ ల్యాబ్స్ వినియోగించడం వలన కలిగే లాభాలను వివరించారు. అలాగే పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్) ల్యాబ్ వినియోగాన్ని పెంచాలన్నారు. పాల్ ల్యాబ్స్ వినియోగించి విద్యాభ్యాసం చేయడం వలన విద్యార్థుల్లో లెర్నింగ్ లెవల్స్ పెరుగుతున్నట్లుగా పరిశోధనల్లో వెల్లడైందన్నారు. పాల్ ల్యాబ్స్ వినియోగంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తృతీయ స్థానంలో ఉందన్నారు. మూలస్థానం పాఠశాలకు మంజూరైన పాల్ ల్యాబ్ ఎలక్ట్రిఫికేషన్ వర్క్‌ను ఆయన పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అటల్, పాల్ ల్యాబ్స్ వినియోగాన్ని పెంచాలని హెచ్ఎం అన్నపూర్ణాదేవికి సూచించారు. వారి వెంట స్టేట్ ఐఈ కోఆర్డినేటర్ నరశింహారావు, సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు ఉన్నారు.

## ట్రైనీ ఆఫీసర్స్ తో మండల స్థాయి అధికారులు, నాయకులు సమావేశం





**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 10:** మండలానికి వివిధ అంశాలపై సర్వే చేయడానికి వచ్చిన ట్రైనీ అధికారులతో మండల స్థాయి అధికారులు, రాజకీయ నాయకులు సమావేశం వై రామవరం ఎంపీడీవో ఆఫీసులో సోమవారం జరిగింది.

మండలంలో దాలిపాడు, యార్లగడ్డ పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాలలో వివిధ అంశాలపై సర్వే చేయడానికి వచ్చిన ట్రైనీ అధికారులతో వివిధ శాఖల అధికారులు వారి యొక్క శాఖలపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 12 మంది ట్రైనీ ఆఫీసర్లు మండలంలో వివిధ శాఖల పనితీరుపై సంబంధిత అధికారులతో పాటు గ్రామస్తులు గ్రామ పెద్దలను కలుసుకుని వారి యొక్క స్థితి గతులు, ఆర్థిక పరిస్థితులు, వివిధ అంశాలపై తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కే ఆనంద్, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ అవగాహన సదస్సుతో విద్యార్థుల్లో చైతన్యం




**రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 10:**నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ మరియు జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం.యం. మురళి గంగాధర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలికలకు బాల్యవివాహ నిషేధ చట్టం, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్య హక్కు చట్టం మరియు వివిధ రాజ్యాంగ హక్కుల గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా వివరించారు. తరువాత ఆయన విద్యార్థులతో మాట్లాడి హాస్టల్‌లో ఉన్న ఇబ్బందులు, అవసరాలను తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యానికి తరగతి గదులు, హాస్టల్ గదులు పరిశుభ్రంగా ఉంచడం, ఆహార నాణ్యతపై శ్రద్ధ వహించాలని సూచించారు. బాలికలు తమ భవిష్యత్తు కోసం ఇప్పటి నుండే కృషి చేయాలని, నేటి పరిస్థితుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి కూడా అటువంటి విజయాన్ని సాధించే సామర్థ్యం ఉందని న్యాయమూర్తి మురళి గంగాధర రావు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకురాలు యమ్. ఝాన్సీ రాణి, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు స్వయం ఉపాధి దిశగా కొత్త అవకాశాలు





- యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 10:**గ్రామీణ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా భవిష్యత్తులో విజయ వంతమైన వ్యవస్థాపకులుగా ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి, శిక్షణా సంస్థ ను సోమవారం కలెక్టర్ షణ్మోహన్ యూనియన్ బ్యాంక్ ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళా శిక్షణార్థులతో కలెక్టర్ మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %-% "గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, వారిని స్వయం ఉపాధి వైపు దారి చూపడం ప్రధాన లక్ష్యం. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు యువతకు ఆర్థిక స్వావలంబన దిశగా దోహదపడతాయి" అని పేర్కొన్నారు.ఈ కేంద్రం ద్వారా 19 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు గల గ్రామీణ స్త్రీ, పురుషులకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్,జ్యూట్ బ్యాగ్ తయారీ, మగ్గం పనులు, సీసీటీవీ కెమెరా ఇన్‌స్టలేషన్, రిఫ్రిజిరేటర్ %ం% ఎయిర్ కండిషనర్ రిపేర్,హౌస్ వైరింగ్, మొబైల్ రిపేరింగ్,హౌస్ ఆయా వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడు తుందని తెలిపారు.శిక్షణ పొందిన వారికి యూనియన్ బ్యాంక్ రెండు సంవత్సరాల పాటు రుణాల మంజూరులో సహాయం చేస్తుంది అని కలెక్టర్ వివరించారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆదాయ మార్గాలను విస్తరించు కోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నాబార్డ్ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి మంజూరు చేసిన రూ. 4.35 లక్షల గ్రాంట్ మంజూరు లేఖను నాబార్డ్ డీసీఎం వై.ఎస్. సోమినాయుడు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ బి.జి.ఆర్. నాయుడు, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి సీహెచ్.ఎస్.వి. ప్రసాద్, రీజినల్ చీఫ్ మేనేజర్లు ఎస్. రవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు-హెచ్ఎం పద్మ



**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 10**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు పి.వెంకట కనక పద్మ సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరపల్లిలో అండర్ 14,17 విభాగాల్లో బాల,బాలికలకు ఫుట్బాల్ పోటీలు నిర్వహించామన్నారు.ఆ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులు బి.వర్షిత,కే.శ్రీనివాస్,జి.దుర్గా నాగేశ్వరరావు,జి.రాజ్ కుమార్,పి.ఈశ్వర్ సాయి, ఎస్.హెలీనా లు రాష్ట్రస్థాయి పోటీలకు ఆడనున్నారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రత్నరాజు,సురేష్,అశోక్ లను ప్రధాన ఉపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు,సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు అభినందించారు.

# మండలంలో పంటలను పరిశీలించిన కేంద్ర బృందం



**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 10** :మొంతా తుఫాన్ కారణంగా మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను కేంద్ర బృందం సోమవారం పరిశీలించారు.చిట్యాల,వెంకటాయపాలెం గ్రామాల్లో ఈ బృందం పర్యటించారు.పంట పొలాలను చూసి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే.పొన్నుస్వామి,జలశక్తి మంత్రిత్వ శాఖ ఎంఎడిటిఈ సిడబ్ల్యూసి డైరెక్టర్ శ్రీనివాస్ డైరీ విద్యుత్ మంత్రిత్వ శాఖ సీఈఏ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్,గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా లతో పాటు రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారి ఢిల్లీ రావు,జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి,జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్,ఆర్డీవో రాణి సుష్మిత,జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ గణేష్ కుమార్ లతో మాట్లాడారు.కొవ్వాడ కాలువ నీటి ఉధృతి కారణంగా ప్రతీ ఏటా చిట్యాల,చెరుకుమిల్లి,వెంకటాయపాలెం గ్రామాల్లో అనేక ఎకరాల్లోని పంట ముంపుకి గురవుతుందన్నారు.అయితే ప్రభుత్వాలు కొద్దో గొప్ప పంట నష్టాన్ని చెల్లిస్తున్నారు తప్ప శాశ్వత పాతిప్రదికిన సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని పేర్కొన్నారు.టిడిపి రాష్ట్ర సాంస్కృతిక యోజన విభాగం సభ్యులు నూతంగి దొరబాబు మాట్లాడుతూ కాలువ గట్లు బలహీనంగా ఉండడం వలన నీరు పంట పొలాల్లోకి చొరబడుతుందన్నారు.కాలువను వెడల్పు చేయడంతో పాటు పలుచోట్ల వంతెనలు సైతం నిర్మించవలసి ఉందన్నారు.అలాగే గట్లను పటిష్టం చేయడంతో పాటు కొన్నిచోట్ల కాలువ నీటి ప్రవాహం పొలాల్లోకి చొరపడకుండా అడ్డుగా సిమెంట్ గోడలు నిర్మించాలన్నారు.చిట్యాల గ్రామ శివారులో ఉన్న స్మశాన వాటికలోకి ప్రతీ ఏటా కాలువ నీరు వస్తుందని ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు.అయితే రైతులు చెప్పిన విషయాలను అధికారులు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అమలాపురంలో నిరసన కార్యక్రమం



**అమలాపురం రూరల్, పెన్ పవర్, నవంబర్10:** అమలాపురం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీప్రజాప్రతినిధులకు,ముఖ్యనాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందరికీ ఇదే నా పిలుపు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలప్రైవేటీకరణను నిరసిస్తూ నవంబర్ 12 వ తేదీన బుధవారం ఉదయం 10:00గంటలకు భట్నవిల్లి మాజీ మంత్రి వర్యులు పినిపే విశ్వరూప్ గారి నివాసం నుంచి ర్యాలీ కార్యక్రమం జరుగునులి కావున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా చెల్లుబోయిన శ్రీను వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోరారు

# లక్ష దీపోత్సవం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 10:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శివకేశవ ఆలయాల మధ్య ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం భక్తుల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం ఘనంగా జరిగింది.ఆలయ ప్రాంగణం వేలాది దీపాలతో ప్రకాశమానమై భక్తి వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ శేఖర్, లక్ష్మీ నరసింహ శర్మ, మచ్చా కుమార్ రాజా, చింత లావణ్య కుమార్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.మొత్తం 365 ఒత్తులతో దీపోత్సవం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు

# ఆలమూరును తూ గో జిల్లాలో విలీనం చేయాలి






**ఆలమూరు,పెన్ పవర్, నవంబర్10:**జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ జేఏసీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో ఏ రాజుకు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం అన్ని రంగాలు రాజమహేంద్రవరంతోనే అనుబంధం ఉండటంతో పాటు, జిల్లా కేంద్రమైన అమలాపురం దూరంగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మన మండలాన్ని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలపాలని, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వివరిస్తూ వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లాల విభజనలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉప సంఘంలో ఉన్న ఏడుగురు మంత్రులకు రిజిస్టర్ పోస్టుల ద్వారా వినతి పత్రాలు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు కొప్పనాతి శ్రీనివాసరావు, కొండె రామకృష్ణ, సత్తిబాబు, కొత్తియ్య, చంద్రశేఖర్, రవికుమార్, శామ్యూల్, విశ్రాంత ఉపాధ్యాయులు యేసురాజు మాస్టర్, లక్ష్మణరావు మాస్టర్, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు..

# శివాలయం ప్రాగణంలో మహాఅన్నదానం

-కడుపురాము సావిత్రిదంపతులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.10:**మండలంలోనివడ్డిగూడెం గ్రామంలోవెలసియున్న శ్రీసతిరుద్రకోటేశ్వరస్వామి,శివాలయంప్రాగణంలో సోమవారంకడుపురాముసావిత్రి దంపతులఆధ్వర్యం లోమహాఅన్న దానంకార్యక్రమంనిర్వహించడం జరిగింది. వి.ఆర్.పురం రేఖపల్లి,వడ్డిగూడెం,తదితరగ్రామాలప్రజలు అన్నదాన క్షార్యక్రమంలోఅధికసంఖ్యలోపాల్గొని,భక్తి శ్రద్ధలతోభక్తులుతీర్థప్రసాదాలు స్వీకరించారు.ప్రతి సంవత్సరంశివాలయంలో కార్తీకమాసంవచ్చేరోజుల్లో అన్నదానంకార్యక్రమం జరుగుఅని కడుపురాము ఒకప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలోమండలప్రజలు అయ్యప్ప స్వామిభక్తులు,దుర్గామాతభక్తులుతదితరులు పాల్గొ న్నారు.

# అధికారుల అంకితభావంతో పని చేయాలి-భాగ్యవతి



**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 10**
అధికారులు సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారిని భాగ్యవతి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రాజ్ మనోహర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భాగ్యవతి మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్రవిజన్ఏ2047, పి ఫోర్ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో చర్చించారు. విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రాబోయే రోజుల్లో చేపట్టనున్నటువంటి అభివృద్ధి పనుల గురించి పీపుల్ సర్వేనెంబర్ గుర్తించబడిన బంగారు కుటుంబాలకు మార్గదర్శక వ్యవహరించడంపై మాట్లాడారు వారి ప్రత్యేక అవసరాలు గుర్తించి వారికి సహాయం చేయడంపై మండలాధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా శాఖలో చెందినది పాల్గొన్నారు.

# పోలీస్ పీజీఆర్ఎస్ 40 అర్జీలను స్వీకరణ



**రాజమహేంద్రవరం,, పెన్ పవర్, నవంబర్ 10** :తూర్పుగోదావరి జిల్లా పోలీస్ సూపర్డెంట్ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో 40 ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సమస్యలపై స్వయంగా బాధితులతో మాట్లాడి సంబంధిత స్టేషన్ల హౌస్ ఆఫీసర్లతో మాట్లాడి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు ఎం మురళీకృష్ణ, డి ఎస్ఆర్బి డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన కొత్తపేట "నేను సైతం టీం"కె.విష్ణు



**కొత్తపేట ,పెన్ పవర్,నవంబర్ 10 :**జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం "నేను సైతం టీం" సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ను కలిసింది. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న అనేక ప్రజా సమస్యలను వివరంగా వివరించి, వాటి పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు.

ప్రధానంగా కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం, సత్తెమ్మ పుట్ట వీధి ప్రజలు తీవ్ర డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని టీం సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మురుగు నీరు సరిగా వెలుపలికి పోకపోవడం వల్ల దోమల పెరుగుదలతో అనేక రోగాలు వ్యాపిస్తున్నాయని తెలిపారు. అదే ప్రాంతంలో డీఎస్పీ కార్యాలయం కూడా ఉందని,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో సర్వే చేయించి, పూర్వపు బోదెను పునరుద్ధరించడమో లేదా ఖచ్చితమైన డ్రెయిన్ నిర్మాణం చేయించడమో చేయాలని టీం విజ్ఞప్తి చేసింది. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి, "తగిన చర్యలు తీసుకుంటాం, మా వంతు కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు.

అలాగే కౌసిక్ ప్రక్షాళన అంశంపై కూడా చర్చ జరిగింది. కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ, "అక్రమంగా ప్రభుత్వ లేదా ఇరిగేషన్ భూములు ఆక్రమించుకున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటాం. త్వరలో సమగ్ర ప్రక్షాళన కార్యక్రమం చేపడతాం" అని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించకుండా ఉండాలని, ఒకవేళ ఎవరు ఆక్రమించినా తొలగింపు తప్పదని ఆయన హెచ్చరించారు.

ఇక కె.పెదపూడి, ములికిపల్లి, కొత్తపేట గ్రామ పంచాయతీలలో జరిగిన అవినీతి అంశాన్ని కూడా "నేను సైతం టీం" ప్రస్తావించింది. గ్రామ ప్రజలు పలుమార్లు పిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు స్పందించలేదని, అవినీతి నిరూపితమైతే సంబంధిత పంచాయతీ సెక్రటరీలపై చర్యలు తీసుకోవడంతో పాటు అవినీతి మొత్తాన్ని రికవరీ చేసి ఆ నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించాలని కోరారు.

మొత్తం జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు "నేను సైతం టీం" నిరంతరం కృషి చేస్తోందని, "ప్రజలు స్వయంగా తమ సమస్యలను ముందుకు తీసుకెళ్లినప్పుడే పరిష్కారం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని టీం ఈ సందర్భంగా ప్రజలకు అందజేసింది.

# వాకాడలో వెలిగిన కోటి దీపాలు: కార్తీక శోభతో ఆధ్యాత్మిక తేజం



**కరప, పెన్ పవర్, నవంబర్ 10:** కాకినాడ జిల్లా కరప మండలం వాకాడ గ్రామం ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయింది. పవిత్రమైన కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ఈ గ్రామంలో నిర్వహించిన కోటి కార్తీక దీపారాధన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న వాకాడ గ్రామస్తులు, ఈ ఏడాది కూడా ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ అపురూపమైన వేడుకకు రామాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ సర్వీస్ బాదులతో మేడ ఆకారంలో రెండు అద్భుతమైన వేదికలను రూపొందించారు. ఈ వేదికలపై లక్షలాది ప్రమిదలను వరుసగా పేర్చి, ఉత్సవానికి విచ్చేసిన వేలాది మంది భక్తుల చేతుల మీదుగా కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులు తమ ఇలవేల్పులను స్మరించుకుంటూ, దీపాలు వెలిగించడంతో పల్లెని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. కోటి దీపాల కాంతులు ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఆ దృశ్యం కనువిందు చేసింది. కేవలం దీపారాధనతో పాటు, ఉత్సవాల్లో భాగంగా వివిధ సంస్కృతి, పౌరాణిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా, అలనాటి కళాకారులచే ప్రదర్శించబడిన చింతామణి, సత్య హరిశ్చంద్ర వంటి పౌరాణిక నాటకాలు ప్రేక్షకుల మన్ననలు పొందాయి. ఈ ప్రదర్శనలు పౌరాణిక విలువలను, కళారూపాలను నేటి తరానికి పరిచయం చేస్తూ, ఉత్సవానికి మరింత శోభను తీసుకొచ్చాయి. వాకాడ గ్రామం మొత్తం ఆధ్యాత్మికత, సాంస్కృతిక కళలతో నిండిపోయి, ఒక మహాద్భుతమైన యాత్రా స్థలం వలె మారింది. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో వాకాడ కోటి దీపాల వెలుగులో తేజోవంతంగా కనిపించింది.

# వేగవంతంగా ఆవాజ్ ప్లస్ 24 సర్వే

హౌసింగ్ ఏఈ శ్రీనివాస్.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 10:**ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఆవాజ్ ప్లస్ 24 సర్వే వేగవంతంగా జరుగుతుందని హౌసింగ్ ఏఈ డి.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని సూర్యారావుపేటలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి యొక్క స్థితి గతులను ఆవాజ్ యాప్ నందు లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాప్ నందు లబ్ధిదారులుగా ఉన్న వారి వివరాలలో భాగంగా ఆధార్, జాబ్ కార్డ్, పొజిషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డ్ ల వాటి జిరాక్సు ప్రతి ఒక్కరూ అందజేయాలన్నారు. ముందుగా అధికార సమాచార ఇస్తామని లబ్ధిదారులు సమయానికి సిద్ధంగా ఉండాలని, దీంతో సర్వే త్వరితగతిన పూర్తి చేయగలుగుతామని వారు తెలిపారు. ఎందుకు లబ్ధిదారులు తమ సహకారాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ పి.సత్య శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అజయ్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు - ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్



**రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 10:**
ఏజెన్సీ పరిధిలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు, వ్యక్తిగత సమస్యల దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి. అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం మొత్తం 90 దరఖాస్తులు అందాయని తెలిపారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, డీఎల్డీఓ కే. కోటేశ్వరరావు, అడిషనల్ డీఎం%డ%ఓ డాక్టర్ సరిత, ఉపాధి హామీ పథకం ఎపిడి శ్రీనివాస్ విశ్వనాథ్, ఎడీఏలు కె. సావిత్రి, రామ్మోహన్, పీఏఓ ఎల్. రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుబ్బయ్య, రవికుమార్, ఎంపీడీవో కార్యాలయ ఏవో పి. జయంతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. వెంకటరమణ, మల్లికార్జునరావు, సుబ్బయ్య, భవాని, రమేష్, ఏఎంఓ విజయభాస్కర్, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, పశుసంవర్ధక వైద్యాధికారులు డాక్టర్ గోపిక, డాక్టర్ కేథరిన్, వెలుగు ఎపిడి దేగలయ్య, తహసీల్దార్లు స్వామి, శ్రీధర్, సునీత, గిరిజన సంక్షేమ శాఖ సహాయక అధికారి జి. తులసీదాస్, సూపరింటెండెంట్ బి. కిషోర్, సబ్ రిజిస్ట్రార్ ఉపేంద్ర, పీఎంయూ అధికారిణి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ పితాని సుబ్రహ్మణ్యంకు మాతృవియోగం

### తణుకువాడ గ్రామంలో మంగయ్యమ్మ అంత్యక్రియలు





**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 10:**కాజులూరు మండల పరిధిలోని తణుకువాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్సీపీ నియోజకవర్గ బీసీసెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం మాతృవియోగానికి గురయ్యారు. ఆయన తల్లి పితాని మంగయ్యమ్మ (79) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు.మంగయ్యమ్మకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సుబ్రహ్మణ్యం రెండవ కుమారుడు కాగా, పెద్ద కుమారుడు సత్యనారాయణ గ్రామంలో పార్టీ అభివృద్ధి పనులతో పాటు వ్యవసాయం నిర్వహిస్తున్నారు. మూడవ కుమారుడు పితాని శ్రీనివాస్ న్యాయవాది వృత్తి నిర్వహిస్తూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోక్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. ప్రస్తుతం ఆయన పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఇక నాలుగవ కుమారుడు రవిశేఖర్, అమరావతిలోని ఏపీ సచివాలయంలో పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.సోమవారం గ్రామంలో మంగయ్యమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కన్వీనర్ పిల్లి సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు,మండల పార్టీ అధ్యక్షుడు పిల్లి కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దంగేటి అరుణ్‌కుమార్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జొన్నకూటి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ పోతురాజు బాబురావు తది తరులు పాల్గొన్నారు.వీరితోపాటు, పలువురు మంగయ్యమ్మ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# రామచంద్రాపురం వి.ఏ.ఓ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

-ఎ.పి.ఎం వేదకుమారి ఆధ్వర్యంలో వి.ఏ.ఓ లు అధికారులకు పిర్యాదు



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 10:**కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామ వి.ఎ.ఓ కాకాడ కృష్ణమ్మపై దాడి చేసిన అంగన్వాడీ ఆయా కుటుంబ సభ్యులుపై చర్యలు తీసుకోవాలని వెలుగు ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో మండలంలోని పలువురు వి.ఎ.ఓ లు, ఎంపీడీఓ,భావిశెట్టి హరికృష్ణకు, తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ కె సాయి కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయాగా పని చేస్తున్న కాతేటి లక్ష్మి 2023 డిసెంబర్ నెలలో ఉన్నతి పథకంలో 50వేల రూపాయలు రుణం తీసుకుని ఇంతవరకు ఒక రూపాయి కూడా చెల్లించలేదన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 6 న రుణాల రికవరీ కి వెళ్ళిన కాకాడ కృష్ణమ్మ పై కాతేటి లక్ష్మి ఆమె భర్త కాతేటి ఏసుబాబు దాడి చేయడం జరిగింది అన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామాల్లో విధులు నిర్వహించడం కష్టమవుతుందని పలువురు వి.ఎ.ఓ లు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ లు బుల్లియ,ఎన్ శాంత,వి.ఎ.ఓ లు దిమ్మల మేరీ, బి యశోద కృష్ణప్రియ, డి చిన్ని, పి నాగ వీర దుర్గ, మండలంలోని పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.



# వైభవంగా దుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవం





- భారీ అన్నదాన కార్యక్రమం
- కోలాటాలతో సందడి వాతావరణం

**గంగవరం, పెన్ పవర్ నవంబర్ 10 :**మండలంలోని నెల్లిపూడిలో గల దుర్గాదేవి అమ్మవారి ఆలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మహిళలు, యువతులు చేపట్టిన కోలాటం నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు, గ్రామస్థులు కలిసి పాల్గొనడంతో నెల్లిపూడి గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సతీష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, నరసింహారావు గౌడ్ ,రాంబాబు గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండుజాతి గిరిజనుల సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన




**రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 10:**అడవుల్లో చీకటిలో జీవిస్తున్న కొండుజాతి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిపిఐ ఎం ఎల్ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అడ్డతీగల మండలం దొరమామిడి పంచాయతీ కినపర్తి గ్రామ శివారులోని అడవిలో, అలాగే రాజవొమ్మంగి మండలం జడ్డింగ్ పంచాయతీ చిన్నయ్యపాలెంలో సుమారు 15 సంవత్సరాలుగా కొండుజాతి గిరిజనులు నివసిస్తున్నారు. ఆధార్ కార్డులు ఉన్నప్పటికీ రేషన్ కార్డులు లేని కారణంగా ప్రభుత్వ బియ్యానికి నోచుకోలేని ఈ గిరిజనులు రెండు గ్రామాల్లో కలిపి 21 కుటుంబాలు, దాదాపు 100 మంది జనాభాతో ఉన్నారు.పి.టి.జి. మైగ్రేషన్ ఉన్నప్పటికీ ఎస్టీ కుల సర్టిఫికెట్లు ఇవ్వటంలో తాసిల్దార్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని నేతలు విమర్శించారు. విద్యుత్ సౌకర్యం లేక అడవిలో చీకటిలో జీవిస్తూ, పాముల భయంతో రాత్రిళ్లు గడపడం తమ వేదనగా తెలిపారు. కనీసం సోలార్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని గిరిజన అభివృద్ధి అధికారిని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజనుల సమస్యలపై ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ నాయకుడు సోమల కుశల, కినపర్తి గ్రామానికి చెందిన డిప్పల చిన్నబ్బాయి, మర్రి రాంబాబు, చిక్కుడు సీతమ్మ, చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన కాకర అప్పారావు, కాకర అచ్చిరాజు, వంతాడ గ్రామానికి చెందిన కూడే రాఘవ, లవకుశలు, పడాల తాతీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగుల సాహితీ దీపం సిపి బ్రౌన్.....

**సాహితీ వేత్త నల్లా నరసింహా మూర్తి**

**అమలాపురంరూరల్, పెన్ పవర్, నవంబర్: 10** ఆనాడు తాళపత్రాలలో ఉన్న తెలుగు సాహిత్యం అగ్గిపురుగులకు ఆహుతి అవుతున్న సమయంలో తెలుగు సాహిత్యాన్ని శుద్ధప్రతులుగా చేసి తెలుగుకు తిరిగి ప్రాణం పోసిన మహనీయుడు సి.పి. బ్రౌన్ అని అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షులు, సీనియర్ తెలుగు లెక్చరర్ , సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా లోని అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామంలో రవితేజ జూనియర్ కళాశాలలో శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం , నానీల వేదిక, బ్రౌన్ సాహితి వేదిక సంస్థ ల. నిర్వహణలోజరిగిన సి.పి బ్రౌన్ 227 వ జయంతి సభలో నరసింహమూర్తి ప్రసంగించారు. తెలుగు సాహిత్యం లో బ్రౌన్ ముద్ర పడిని ప్రాచీన కావ్యాలు లేవనడం అతిశయోక్తి కాదన్నా రు. వేమన పేరు వినగానే తెలుగువారికి బ్రౌన్ గుర్తుకొస్తారని ఆయన అన్నారు. వేమనకు సంబంధించిన తాళపత్ర గ్రంధాలను సేకరించి వేమన పద్యాలను "వెర్సెస్ ఆఫ్ వేమన" పేరుతో ఇంగ్లీషులోకి 3238 పద్యాలు అనువదించాలని 30కి పైగా తెలుగు గ్రంథాలను వెలుగులోకి తెచ్చారని నాని రాజు అన్నారు. కడపలో బ్రౌన్ నివసించిన బంగ్లా తోటను ఆయన జ్ఞాపకార్థం ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ గ్రంథాలయం వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సి. పి. బ్రౌన్ భాషా కేంద్రంగా విరాజిల్లుతోందని ఆయన అన్నారు. తెలుగు భాషా సాహిత్యాలు నిరాదరణకు గురైన కాలంలో కారణజన్ముడిగా బ్రౌన్ అవతరించి మినుకు మినుకు అంటున్న తెలుగు సాహిత్యదీపాన్ని వెలిగించిన తెలుగు వెలుగు అని నల్లా అన్నారు. సభకు రవితేజ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.దొరబాబు అధ్యక్షత వహించారు. తెలుగు సాహిత్యాన్ని ప్రజ్వలింప చేసిన బ్రౌన్ దొర సేవలు అపూర్వమని తెలుగువారి హృదయాలలో ఆయన చిరంజీవి అని అన్నారు. కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు బి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు జీర్ణ స్థితిలో ఉన్న తెలుగు సాహితీసరస్వతిని పునర్జీవింపచేసిన సి.పి బ్రౌన్ మహనీయుడని కొనియాడా రు. శ్రీ శ్రీ కళావేదిక సహాయ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీపాద రామకృష్ణ మాట్లాడుతూ సామాన్యుడికి అర్థం కావడం కోసం ఆయా గ్రంథాలను వ్యాఖ్యానాలు పండితులు చేత రాయించారని తెలుగు సాహిత్యానికి బ్రౌన్ చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని ఆయన అన్నారు. సభకు ముందు సిపి బ్రౌన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు,నల్లా నరసింహమూర్తి, బివివి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కడలి సత్యనారాయణ, కళాశాల లెక్చరర్లు కే. సత్య కుమారి ,డి గీత, కే .ప్రసాద్ ,ఎస్ .రమేష్ ,కే. భాగ్య, జీ. సౌమ్య, పి .ప్రియ భారతి, తేజస్విని, కే. వర్మ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం కవి సమ్మేళనం జరిగింది.



# లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్‌పై కరపత్రిక, గోడపత్రిక ఆవిష్కరణ





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 10:**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సోమవారం కాకినాడలో లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ పై రూపొందించిన కరపత్రిక మరియు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహా నాయక్, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ ,టి.బి అధికారి డా.ఎస్.చెలమయ్య, ఫిజియో థెరపిస్ట్ డా. ఎల్.వి.వి. శ్రీనివాస్ రావు, డిప్యూటీ డెమో కె. సూర్యచంద్రరావు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే రూపంలో నిర్వహించబడనుంది. సర్వేలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఆశా వర్కర్లు మరియు పురుష వాలంటీర్లు ప్రతి గృహాన్ని సందర్శించి చర్మ వ్యాధులు లేదా అనుమానాస్పద మచ్చలు ఉన్న వారిని గుర్తిస్తారు.పట్టణాల్లో 35 గృహాలు, గ్రామాల్లో 25 గృహాలు చొప్పున సర్వే చేస్తారు.అనుమానం ఉన్నవారిని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ) లేదా పట్టణ ఆరోగ్య కేంద్రం (యు హెచ్ సీ) వైద్యులచే పరీక్షింపజేసి, ఉచితంగా ఎం డి టి చికిత్స అందిస్తారని డా.నరసింహా నాయక్ తెలిపారు. "లెప్రసీ అనేది పూర్తిగా నయం అయ్యే వ్యాధి. దాగివున్న కేసులను తొలుత గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు. సర్వేలో గుర్తించిన ప్రతి వివరాన్ని ఏఎన్ఎం యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. గుర్తించిన అనుమానాస్పద కేసులకు ఉచితంగా మందులు అందజేస్తాం" అన్నారు.ప్రతి కుటుంబ సభ్యుని వివరాలు హెల్త్ లాగిన్ ద్వారా సమర్పించబడతాయి.దాగివున్న కేసులను గుర్తించడం ద్వారా 2027 నాటికి "కుష్టురహిత సమాజం" సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. లెప్రసీపై అవగాహన కల్పించేందుకు పత్రికలు,ఐఈసీ మెటీరియల్స్,ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు సమాచారం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పాత లెప్రసీ బాధితుల వివరాలు సేకరించి,వారికి ఎం సి ఆర్ చెప్పులు, స్వీయ రక్షణ పరికరాలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వంటి సహాయాలు ప్రభుత్వం ద్వారా అందజేయబడతాయని డీఎంహెచ్ వో డా.జె.నరసింహా నాయక్ తెలిపారు.అలాగే మల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రథమ బహుమతి పొందినట్లు తెలిపారు. అలాగే జీ.మామిడాడ వెల్నెస్ సెంటర్ ప్రథమ బహుమతి పొందినట్లు పేర్కొన్నారు.



# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం





## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభం

**రామచంద్రపురం/ద్రాక్షారామం, నవంబర్ 10 పెన్ పవర్:** రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.సోమవారం ద్రాక్షారామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ %–% "రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.రామచంద్ర పురం నియోజకవర్గంలో మొత్తం 62 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అందులో రామచంద్రపురం మండలంలో 21, కె.గంగవరం మండలంలో 19, కాజులూరు మండలంలో 22 ఉన్నాయి. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ 2025%–%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా రైతు సేవా కేంద్రాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు."ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 ధర నిర్ణయించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు 83094 32487, 94416 92275 లేదా టోల్‌ఫ్రీ 1967 నంబర్లకు సంప్రదించవచ్చు" అని చెప్పారు.జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ "రైతులు దళారులు, మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ బి.నాగకుమార్, ఏఈ మణిదీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, ద్రాక్షారామం పిఏసిఎస్ అధ్యక్షుడు ముప్పనపల్లి గణేష్, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శీనుబాబు, ఏఎంసీ డైరెక్టర్లు పెంకే సాంబశివ రావు, సంపత్ సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.తదుపరి రైతుల అవగాహనార్థం ముద్రించిన కరపత్రాలను వాసంశెట్టి సత్యం అధికారులతో కలిసి విడుదల చేశారు.

# ఏపీ ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్‌గా ప్రసన్న కుమార్ నియామకం!



**కరప, పెన్ పవర్, నవంబర్ 10:** రాజకీయ యువనేత, కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన నల్లే వీర ప్రసన్న కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు (ఎంఎస్ఎంఈ) డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన ప్రసన్న కుమార్, గత కొన్నేళ్లుగా జనసేన పార్టీకి చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఈ కీలక పదవి దక్కింది. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ప్రసన్న కుమార్ సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా పనిచేశారు. 2018 నుండే జనసేన రాష్ట్ర సోషల్ మీడియాలో ఇన్చార్జిగా కీలక పాత్ర పోషిస్తూ, పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను సామాన్యుల్లోకి తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారు. ముఖ్యంగా, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సోషల్ మీడియా విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ విజయానికి తన వంతు కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన జనసేన అధిష్టానం, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, యువకులకు ప్రాధాన్యతనిస్తూ ఈ కీలక నియామకాన్ని ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా నియమితులైనట్లు ఆదేశాలు జారీ అయ్యాయని ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా, తనకు ఈ అవకాశం కల్పించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, తన నియామకంలో కీలక పాత్ర పోషించిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మరియు ఇతర పార్టీ నాయకులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీలో కింది స్థాయి నుండి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు, యువ నాయకులకు సముచిత స్థానం ఉంటుందని ఈ నియామకం మరోసారి నిరూపించింది. ఎంఎస్ఎంఈ డైరెక్టర్‌గా నల్లే ప్రసన్న కుమార్ తన అనుభవాన్ని, శక్తిని వినియోగించి రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల బలోపేతానికి, తద్వారా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# వైభవంగా వాడపల్లిలో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి గ్రామోత్సవం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్10:**కార్తీక మాసం సోమవారం సందర్భంగా కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి గ్రామోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనార్థం తరలి వచ్చి ఆలయ ప్రాంగణం నిండిపోయింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు, రుద్రాభిషేకాలు, అలంకార దర్శనం నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు జరిపి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం దేవతా విగ్రహాలతో ఊరేగింపు, దీపోత్సవం నిర్వహించగా భక్తులు భక్తి రసమై పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు "హర హర మహాదేవ" నినాదాలతో మార్మోగాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com